https://epaper.dksaardyamlochaatimpu.com




E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

# డీకే సార్థ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 17 సంచిక : 313 | ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ | బుధవారం, సెప్టెంబర్,16, 2026 | పేజీలు : 8 వెల : రూ.1/-

### రేవంత్‌తో ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్ భేటీ..

## గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం

**హైదరాబాద్,సెప్టెంబర్,15:** హైదరాబాద్‌లోని తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌-ఎతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సలహాదారు రామకృష్ణారావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు , ఆగా ఖాన్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇటీవల దివంగతులైన ప్రిన్స్ రహీమ్ తండ్రి ఆగా ఖాం మృతి పట్ల సీఎం సంతాపం తెలిపారు. హైదరాబాద్‌తో ఆగా ఖాన్ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, తెలంగాణ వారసత్వ సంపద పునరుద్ధరణలో ఫౌండేషన్ పోషిస్తున్న పాత్రను కొనియాడారు. శాసనమండలి భవనం, కుతుబ్ షాహీ టూంబ్స్ అభివృద్ధిలో ఫౌండేషన్ అందించిన సహకారాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. మూసీ నది పునరుజ్జీవనం ద్వారా నైట్ ఎకానమీని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని సీఎం వివరించారు. ఈ పరివాహక ప్రాంతంలోని చారిత్రక ఆధారాలైన సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మానియా ఆసుపత్రికి గోషామహల్‌లో నూతన భవనం నిర్మిస్తున్నామని, ప్రస్తుతం ఉన్న పాత భవనాన్ని వారసత్వ సంపదగా గుర్తించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పునరుద్ధరించాలని కోరారు. శంషాబాద్ విమానాశ్రయం సమీపంలో 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టుపై ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్ తీవ్ర ఆసక్తి కనబరిచారు. దీనిని 15 వేల ఎకరాల గ్రీన్ జోన్‌తో నెట్-జీరో సిటీగా తీర్చిదిద్దుతున్నామని, సింగపూర్ కంపెనీ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తోందని సీఎం వెల్లడించారు. ఇప్పటికే అమెజాన్



వంటి అంతర్జాతీయ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించాయని వివరించారు. ఫ్యూచర్ సిటీలో ఆగా ఖాన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా ఈ సందర్భంగా ప్రతిపాదించారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచుతామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహించనున్న 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు హాజరు కావాల్సిందిగా ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌ను ఆహ్వానించారు. 100కు పైగా దేశాల ప్రతినిధులు పాల్గొనే ఈ సమ్మిట్ ద్వారా రాష్ట్రంలో విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో పెట్టుబడులు , భాగస్వామ్యాలకు విస్తృత అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత దమనకాండ నడుస్తోంది: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 15 :తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత దమనకాండ నడుస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపిం చారు. రజాకార్ల పాలనలో ప్రజలు పడ్డ ఇబ్బం దులు, రక్తపు గుర్తులు కనిపిస్తాయని పేర్కొన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చొరవతో విముక్తి కలిగిందని చెప్పుకొచ్చారు. నిజాం మెడలు వంచడంతో 1948 సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ గడ్డకు ముక్తి లభించిందని వెల్లడిం చారు. విమోచన చరిత్రను గత పాలకులు తొక్కిపెట్టారని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు విమోచన వేడుకలు జరపడానికి ఎందుకు భయపడుతున్నాయని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఏంఐఎం మోచేతి నీళ్లు తాగి ఈ రెండు పార్టీలు ప్రజలకు ద్రోహం చేస్తు న్నా యని ధ్వజమెత్తారు. 90వ దశకంలో హైదరాబాద్ ముక్తి దివస్ చేయాలని అనేక పోరాటాలు చేశామని ప్రస్తావించారు. గత ఐదేళ్ల నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాల సారథ్యంలో ఈ వేడుకలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఇది రాజకీయ పరమైన అంశం కాదని .. యావత్తు తెలంగాణ నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్ష అని ఉద్ఘాటించారు. భారత మాజీ ఉపరాష్ట్రపతితో పాటు పలువురు కేంద్ర మంత్రులు తాము నిర్వహించే విమోచన వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. సెప్టెంబర్ 17వ తేదీన నిర్వహించే విమోచన వేడుకలకు హైదరాబాద్, తెలంగాణ ప్రజలు స్వచ్ఛందంగా రావాలని కోరారు. సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గత ఐదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా



నిర్వహిస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇది విలీనం, విద్రోహం అనేవాళ్లకు తాము తెలంగాణ స్వాతంత్ర్యం అంటామం టామని అభిప్రాయపడ్డారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడం ప్రభుత్వాల విధి అని తెలిపారు. అందుకోసమే విమోచన దినోత్సవం పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామని వెల్లడించారు. ప్రధాని మోదీ మీద్కి చేసే విమర్శలపై సమయం వచ్చినపుడు స్పందిస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

### రాజస్థాన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో

## బీజేపీ చారిత్రక విజయంపై జేపీ నడ్డా హర్షం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్,15:** రాజస్థాన్ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ చారిత్రక విజయాన్ని నమోదు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ భారీ విజయంపై కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా స్పందిస్తూ తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. రాజస్థాన్ స్థానిక సమరంలో కమలం పార్టీ సాధించిన ఈ ఘన విజయం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, సుపరిపాలన విధానాలకు ప్రజలు వేసిన తిరుగులేని ఆమోద ముద్ర అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు బీజేపీ నాయకత్వంపై సంపూర్ణ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారని స్పష్టం చేశారు. ఈ అద్భుతమైన విజయం కోసం క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించిన బీజేపీ కార్యకర్తలు, నేతలకు కేంద్ర మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి భారీ మెజారిటీని కట్టబెట్టిన రాజస్థాన్ ప్రజానికానికి తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాజస్థాన్‌లోని భజన్‌లాల్ శర్మ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కారు



అభివృద్ధి కార్యక్రమాలకు ఈ తీర్పు మరింత నూతన ఉత్తేజాన్ని ఇచ్చిందని ఆయన కొనియాడారు.

## హౌతీల మెరుపు దాడులతో సౌదీలో ఉద్రిక్తత

రియాద్: సౌదీ అరేబియా దక్షిణ ప్రాంతంలో హౌతీ తిరుగుబాటుదారులు వరుసగా క్షిపణులు, డ్రోన్లతో జరిపిన మెరుపు దాడుల్లో 13 మంది పౌరులు గాయపడ్డారు. దీంతో యెమెన్‌కు చెందిన హౌతీలపై గట్టిగా స్పందిస్తామని సౌదీ అరేబియా మంగళవారం హెచ్చరించింది. ప్రాంతీయంగా నెలకొన్న ఘర్షణల నేపథ్యంలో ఈ పరిణామం ఉద్రిక్తతలను మరింతగా పెంచింది. ఇరాన్‌కు అనుకూలంగా ఉన్న హౌతీలు బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లను ఉపయోగించి సౌదీ అరేబియా దక్షిణ ప్రాంతంలోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నట్లు సమాచారం. ఈ దాడుల్లో 13 మంది పౌరులు గాయపడినట్లు అధికారులు తెలిపారు. దీనిపై సౌదీ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. యెమెన్‌లో అంతర్యుద్ధం జూలైలో తీవ్రరూపం దాల్చినప్పటి నుంచి సౌదీ మద్దతున్న ప్రభుత్వ



దళాలు, హౌతీల మధ్య పోరాటం కొనసాగుతోంది. రియాద్‌పై సముద్ర దిగ్బంధాన్ని ప్రకటించిన హౌతీలు.. ఎర్ర సముద్రంలో ప్రయాణించే నౌకలను లక్ష్యంగా చేసుకోవడం ప్రారంభించారు.

## కేదార్‌నాథ్‌లో విరిగిపడ్డ కొండచరియలు..

రుద్రప్రయాగ్: ఉత్తరాఖండ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో .. కేదార్‌నాథ్ మార్గంలో ఉన్న ట్రెక్కింగ్ రూట్‌లో రెండు రోజుల క్రితం కొండచరియలు విరిగిపడ్డ విషయం తెలిసిందే. మంగళవారం అక్కడ నుంచి సుమారు 150 మందిని రక్షించారు. దీంతో మొత్తం ఆ ప్రాంతం నుంచి 7350 మందిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ ఈ విషయాన్ని ఇవాళ తెలిపింది. ఎస్ఈఓసీ రిపోర్టు ప్రకారం కేదార్‌నాథ్ థామ్ నుంచి తిరుగు ప్రయాణం అవుతున్న వారిని చిర్‌బాసా వద్ద రక్షించినట్లు తెలిపారు. ప్రస్తుతం చిర్‌బాసా వద్ద ఇంకా శిథిలాలను తొలగిస్తున్నారు. కొండ రాళ్లు కింద పడడం వల్ల .. రెండు రోజుల క్రితమే ట్రెక్కింగ్ మార్గాన్ని ఆపేశారు. అయితే ఇవాళ మళ్లీ ఆ రూట్‌ను ఓపెన్ చేశారు. దీంతో పాటు హెలికాప్టర్ సర్వీసులను ప్రారంభించినట్లు తెలుస్తోంది. యాత్రికులతో పాటు సుమారు 1200 గుర్రాలను కూడా రక్షించారు. గౌరికుండ్‌కు 2.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిర్‌బాసా



హెలిప్యాడ్ సమీపంలో క్లియరెన్స్ పనులు చేపట్టారు. యుద్ధ ప్రాతిపదికన ఆ మార్గాన్ని ఓపెన్ చేసేందుకు పనిచేస్తున్నారు. అయితే చిర్‌బాసా మార్గాన్ని పూర్తిగా క్లియర్ చేసిన తర్వాతే యాత్రికులను ఆ మార్గంలో కేదార్‌నాథ్ పంపించనున్నారు.

### ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు..

## కాంగ్రెస్ ఓటమి ఖాయం: కవిత

**హైదరాబాద్,సెప్టెంబర్,15:** ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పెట్టుకున్న ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. వారిని చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా చూస్తామని కవిత చెప్పారు. ఉద్యోగులను గౌరవించేలా, వారు సంతోషంగా పనిచేసేలా తమ ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయులు ఉద్యోగం కన్నా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చి పోరాడారని కవిత గుర్తు చేశారు. రాష్ట్రంలో 630 మండలాలకు కేవలం ఎనిమిది మంది పర్మినెంట్ మండల విద్యాధికారులు (ఎంఈవోలు) ఉండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత, నాణ్యమైన విద్య అందాలంటే బలమైన యంత్రాంగం అవసరమని అన్నారు. విద్యార్థుల వివరాలు, రిపోర్టుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు



దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్న పాఠశాలల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. ఉద్యోగుల సహకారం లేకుండా ప్రభుత్వం ఏ కార్యక్రమాన్నీ సమర్థంగా అమలు చేయలేదని కవిత అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కూడా ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు. మైకుల ముందు ఎన్ని గొప్పలు చెప్పినా పెన్షన్లు, యూరియా, రైతులకు విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల ముందు పీఆర్సీ, డీఏలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు వాటిపై స్పందించలేదని అన్నారు.

### అసైన్డ్ భూములపై రేవంత్ ప్రభుత్వం

## వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి

**- ఎంపీ రఘునందన్ రావు**

ఢిల్లీ, సెప్టెంబర్ 15 : తెలంగాణలో 22ఏ నిషేధిత భూముల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ) వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో 22ఏపై చర్చ జరుగుతుందని ప్రజలు భావించారని.. కానీ అలా ఎందుకు జరగలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో మీడియాతో రఘునందన్ రావు మాట్లాడారు. గుడులు, బడులు, దేవస్థానాల భూములు, ప్రభుత్వ భూములు రిజిస్టర్ చేయొద్దని 22 ఏ చట్టం తీసుకువచ్చారని ప్రస్తావించారు. 22ఏపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రిపేర్ కాకుండా అసెంబ్లీకి వచ్చారని విమర్శించారు. 22ఏ గురించి ఎవరు మాట్లాడినా అందరినీ ఒకే గాడిన కట్టడం సరికాదని అన్నారు. తన పార్లమెంట్ పరిధిలోని సింఫనీ హోంలో రిజిస్ట్రేషన్ల సమస్య ఉండటంతో మాట్లాడానని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు మాట్లాడారని బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోయారనీ ఎలా మాట్లాడారని నిలదీశారు. 22ఏలో ఉన్నా 47440 ఎకరాలు ఎక్కడ, ఏ ఊరిలో తొలగించారో మంత్రి పొంగులేటి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో 22 ఏ లో చేర్చిన భూమి తొలగించామంటున్న కాంగ్రెస్ 22ఏలో చేర్చిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. 22 ఏ లో కోటి ఎకరాలకు



పైగా భూమి ఉందని.. ఇంత భూమి ఎలా చేర్చారు.. ఎలా తొలగిస్తారో పొంగులేటి సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. పేదలకు అన్యాయం చేసిన అధికారులపై, కలెక్టర్లపై చర్యలు తీసుకున్నారా లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 22 ఏ లో ఉన్న కోటి రెండులక్షల ఎకరాల భూమి ఎప్పటి వరకు తొలగిస్తారో చెప్పాలని పట్టుబట్టారు. తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కమిటి వేసి 22 ఏ భూముల సమస్యను పరిష్కరించాలని కోరారు. భూ భారతి వచ్చిన తర్వాత కూడా తప్పు జరిగిందని పొంగులేటి ఒప్పుకున్నారని అన్నారు.

## జెన్ జీ, జెన్ ఆల్ఫా చెప్పేది వినేందుకు మేం సిద్ధమే: నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్,15:** దేశం మనకేం చేసిందో కాకుండా దేశానికి మనం ఏం చేయగలమో ఆలోచించాలని అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ యువతకు పిలుపునిచ్చారు. జెన్ జీ, జెన్ ఆల్ఫా చెప్పేది వినేందుకు మేం సిద్ధమేనని అయితే మీరు మిమ్మల్ని జెన్ జెడ్ అని పిలుచుకున్నా, జెన్ ఆల్ఫా అని పిలుచుకున్నా, మీరందరూ చెప్పేది వినడానికి సిద్ధంగా ఉన్నాం. కానీ మీ చుట్టూ ఏం జరుగుతోంది?మీ పాత్ర ఏమిటి? మీ ద్వారా దేశానికి ఏమి సాధించవచ్చు అనే విషయాలపై మీరు తప్పక ఆలోచించుకోవాలని పేర్కొన్నారు. మంగళవారం చెన్నైలోని డాక్టర్ ఎంజీఆర్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జెన్ జెడ్,జెన్ ఆల్ఫా తరాలకు చెందిన యువత నాయకత్వ బాధ్యతలను స్వీకరిస్తూ దేశ ప్రయోజనాలకే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పట్టభద్రులవుతున్న విద్యార్థులు వారి వారి రంగాలలో నాయకత్వ బాధ్యతలు చేపట్టాలని నిర్మలా సీతారామన్ కోరారు. మీరు నాయకత్వం వహించాలి, దేశానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. దేశం సురక్షితంగా, బలంగా ఉన్నప్పుడే మనం నివసించడానికి



ఒక ఇల్లు ఉంటుంది. మనం మన దేశాన్ని ఎన్నటికీ వదులుకోకూడదని సూచించారు. రష్యా-యుక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు వంటి ప్రపంచ సవాళ్లు ఉన్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ 7.8 శాతం ఆర్థిక వృద్ధి రేటును సాధించి స్థిరంగా ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు.

# స్నేహితుల కరువు!

### - ఇప్పుడు ప్రపంచాన్ని పీడిస్తున్న అతిపెద్ద సమస్య 'స్నేహితుల కొరత'. ఇది నిజం



1960లలో ఒక వ్యక్తికి సగటున 100 మంది వరకు సన్నిహిత స్నేహితులు ఉండేవారట. 1990ల నాటికి ఆ సంఖ్య 50కి పడిపోయింది. 2020 వచ్చేసరికి అది 10కి చేరింది. ఇప్పుడు ఒక్క నిజమైన స్నేహితుడు దొరకడమే గగనంగా మారింది. ఇటీవలి సర్వే ప్రకారం మన దేశంలో 12% మందికి చెప్పుకోదగ్గ స్నేహితుడే లేడట. ఒకప్పుడు రోజుకు కనీసం గంటసేపు స్నేహితులతో ముఖాముఖిగా గడిపేవాళ్లు ఇప్పుడు 35 నిమిషాలు. మనసు విప్పి మాట్లాడే మనుషుల సంఖ్య తగ్గింది. 1: స్నేహితులు లేని ఒంటరితనం రోజుకు 20 సిగరెట్లు తాగినంత ప్రమాదకరమని పరిశోధనలు చెబుతున్నాయి. ఒత్తిడి, డిప్రెషన్ వారిని చుట్టుముడతాయి. 2: మంచి స్నేహితులున్నవారిలో రక్తపోటు, గుండె జబ్బులు చాలా తక్కువగా వస్తున్నాయట. 3: స్నేహితులు తోడుంటే ఆహ్లాదంగా ఉంటుంది. కలిసి వ్యాయామం చేయడం, ఆటలు ఆడడం, కొత్త పనులు చేయడం సులభమవుతుంది. సాంగత్యం రోగనిరోధక శక్తిని పెంచుతుంది. స్నేహం ఊరికే పుట్టుదు. దానికి సమయం కావాలి. స్నేహం కుదిరాక నిలుపుకోవడానికి రోజూ కాస్త సమయం కేటాయించాలి. మొక్కకు నీళ్లలా, స్నేహానికి 'కబుర్లు' అవసరం. 1: ఆఫీస్ స్నేహాలు అవసరాల వరకే, బాహ్య పలకరింపులే. 2: సోషల్ మీడియా స్నేహాలు చాలావరకు కాలక్షేపాలే. 3: బార్ ఉ రెస్టారెంట్ స్నేహాలు కబుర్లు, నవ్వులు మత్తు దిగిపోతే మాయం. స్నేహబంధాలు తగ్గిపోవడానికి కారణం సమయం లేకపోవడం. డబ్బు సంపాదించే యంత్రాల్లా మారిపోయాం. బంధాలను నిలుపుకోవడం మర్చిపోయాం. ఇప్పుడైనా మేలుకోండి: 1: రోజులో 15 నిమిషాలైనా స్నేహితులకి ఫోన్ చేయండి. వారంలో ఒకసారైనా కలవండి. 2: క్వాలిటీ టైమ్ ఇవ్వండి: కలిసినప్పుడు మనసుపెట్టి మాట్లాడండి. 3: కొత్త స్నే హాలను పెంచుకోండి: మనుషులతో మాట కలపండి. 4: ఉన్న స్నేహాలను కాపాడండి: చిన్న చిన్న మనస్పర్థలకు స్నేహాన్ని వదులుకోకండి. 'సారీ', 'థ్యాంక్స్' చెప్పడానికి వెనకాడకండి. చివరి శ్వాస వరకు మనతో నడిచేది మంచి స్నేహితులు మాత్రమే. చాలాకాలంగా మాట్లాడని ఫ్రెండ్ కి మెసేజ్ పెట్టండి. ఫోన్ చేయండి స్నేహాన్ని బతికించుకుందాం. నామాని శ్రీ కిషన్. జర్నలిస్ట్. వరంగల్

# మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళులర్పించిన మిషన్ భగీరథ ఇంజనీర్లు..ఎస్.ఈనరేందర్ రెడ్డి



**హనుమకొండ సెప్టెంబర్15 (డీకే చాటింపు)**ఇంజనీర్ల సేవలు దేశ అభివృద్ధిలో అత్యంత కీలకమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన మౌలిక వసతుల కల్పనలో ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎస్. ఈ. నరేందర్ రెడ్డి మంగళవారం అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకుని ఇంజనీర్ల దినోత్సవంను చింతగట్టు లోని కేసి కెనాల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఈ లు చల్మారెడ్డి, కరుణాకర్ మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశవ్యాప్తంగా ఆనకట్టల ,డ్యాముల, డ్రైనేజీల నిర్మాణంలో అందించిన సేవలు, ఇంజనీరింగ్ రంగానికి చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులు అందించడంలో ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, ప్రతి ఇంటికి సురక్షిత నీటిని అందించాలని సూచించారు. అనంతరం బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డులు పొందిన ఇంజనీర్లకు, ఇంజనీర్స్ డే పురస్కరించుకుని నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను మెడల్స్ ట్రోఫీలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెంకటపతి జనరల్ సెక్రటరీ రాజు హనుమకొండ జిల్లా అధ్యక్షులు ప్రవళిక, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్,మిషన్ భగీరథ ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, ఏజెన్సీలు గజా, ఎన్సిసి, కెవిఎన్ఆర్, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలను పట్టించుకోని ఎమ్మెల్యే గడ్డం వినోద్....

### - సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఆవేదన....



**బెల్లంపల్లి(డీకే చాటింపు )** పట్టణం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బెల్లంపల్లి పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు మత్తమరి సూరిబాబు ఆధ్వర్యంలో జరిగింది బెల్లంపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గడ్డం వినోద్ గెలవడం కోసం అహర్నిశలు కష్టపడ్డ నాయకులు కార్యకర్తలను పట్టించుకోకుండా వలసవాదులకు ప్రాముఖ్యత ఇస్తూ కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని ఇలా అయితే రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి చాలా నష్టం కలుగుతుంది ఇప్పటికైనా ఎమ్మెల్యే నిజమైన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలను కలుపుకొని ప్రజల కోసం పనిచేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు అలాగే సీనియర్ నాయకులను కార్యకర్తలను గుర్తించి వారికి సముచిత స్థానాలు కల్పించాలని అన్నారు. బెల్లంపల్లిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే ఎమ్మెల్యే అందర్నీ కలుపుకొని పనిచేయాలి లేనిపక్షంలో ఎమ్మెల్యే పై అధిష్టానం కు ఫిర్యాదు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి గారు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్జల్, మునిమంద రమేష్ , నయుం బాయ్, రొడ్డ శ్యామ్ ఎండి గౌస్ భాయ్ జక్కుల శ్రీధర్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు చిప్ప మనోహర్, మాజీ కౌన్సిలర్ బొడ్డు నారాయణ,కటకం సతీష్, సిలివేరి సత్యనారాయణ సూరం బానేష్, మేకల శ్రీనివాస్, మత్తమారి సత్తిబాబు, మంగమూర్తి, దాసరి సంజీవ్, మతమారి జగన్, బైరి శ్రీనివాస్, మతమారి శ్రీనివాస్, రాజబ్రహ్మం, గడ్డం అశోక్,కళ్యాణం పోషం,అజీమ్, భాయ్ ఎండి రహీం హరీష్ పాండే బబ్లు భాయ్ ఆర్ఎం సింగ్ ఆడియో నక్క కృష్ణ,రాజారత్నం, చిన్న జీలకర్ర వాసు, సబ్బని రాజనర్సు, టిఎల్ చారి జంజరాల మనోహర్,కుమ్మరి శంకర్ జూపాక లక్ష్మీనారాయణ, మల్లేష్ బాబురావు,సోగాల రవి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

# మీర్పేట్ లోని తీగల కృష్ణారెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీలో ఘనంగా ఇంజనీర్స్ డే కార్యక్రమం





**మహేశ్వరం,సెప్టెంబర్ 15 (డీకే చాటింపు)**ఇంజనీర్స్ డే సందర్భంగా తీగల కృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో స్వర్గీయ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలవేసి అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15న ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ఇంజనీర్స్ డే ను జరుపుకుంటాము మైసూరు రాష్ట్ర దివాన్ గా పని చేసిన సమయంలో పరిశ్రమలు, విద్యా నీటిపారుదల మరియు మౌలిక వసతులు అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఆయనను ఆయన అందించిన సేవలకు గాను భారత ప్రభుత్వం 1995 సంవత్సరంలో దేశ అత్యున్నత పురస్కారం అయిన భారతరత్న ప్రధానం చేసింది బిఈ సందర్భంగా ఇంజనీరింగ్ శాస్త్ర సాంకేతిక రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సి.ఆర్.ఎమ్ రావు గారిని ఇంజనీర్స్ డే సందర్భంగా తీగల కృష్ణారెడ్డి కళాశాలలో ఘనంగా సన్మానించడం జరిగినది విద్యార్థినీ విద్యార్థులు మీ భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దుకొని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలి అని తీగల కృష్ణారెడ్డి కోరారు లిఅనంతరం టీకేఆర్ ఐఎంఎస్ లో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ హరినాథ్ రెడ్డి గారు ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డి గారు ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట మురళీకృష్ణ మరియు డాక్టర్ రేణుక సాగర్ గారు డాక్టర్ విజయ కుంచన గారు మరియు హెచ్చోడీలు అధ్యాపకులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి లోని కొత్త బస్టాండ్ లోకి బస్సులు రాక అవస్థలు...




**బెల్లంపల్లి (డీకే చాటింపు )**ఎంసీపీఐయు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎం సిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసలేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి కొత్త బస్టాండ్ లోపలికి బస్సులు రాక బెల్లంపల్లిలోని ప్రజలు విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని బస్సులు రోడ్డు మీద ఆపడం వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులు రోడ్డు దాటే మార్గంలో యాక్సిడెంట్లు అయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని అదేవిధంగా వర్షానికి నానుతూ ఎండకు ఎండుతూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నా కానీ అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని వెంటనే ఆసిఫాబాద్ డిపో మేనేజర్, గారు బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి బస్టాండ్ లోపల నిపుణులతో పర్యవేక్షించి ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకొని బస్టాండ్ లోపటికి బస్సులు వెళ్లే విధంగా చూడాలని బెల్లంపల్లి పట్టణ ప్రజలకు, మరియు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎం సి పి ఐ యు పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి తోగరి రాహుల్, రాజేష్, శేఖర్ సన్నీ తదితరులు పాల్గొన్నారు

# వివేకనంద యూత్ అసోసియేషన్ నాదర్గుల్ బస్టాండ్ గణేష మండపంలో పూజలు చేసిన

### - చెరుకుపల్లి వెంకటరెడ్డి





**మహేశ్వరం, సెప్టెంబర్ 15 (డీకే చాటింపు)**వినాయక ఉత్సవ సమితి ప్రతిష్టించిన విగ్నేశ్వరుని విగ్రహానికి లక్ష రూపాయలు విరాళముగా ఇచ్చి. తొలి రోజు కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేశారు. గత 30 సంవత్సరాల క్రితం వినాయక విగ్రహానికి విరాళాలు ఇచ్చిన విషయాన్ని, అలాగే గతంలో విగ్నేశ్వరుని లడ్డు ప్రసాదము రెండు పర్యాయలు మా కుటుంబానికి దక్కడము పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. గ్రామ ప్రజలు, యావత్ తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో , ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు , దీవెనలు కరుణ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు జక్కిడి ఉపేందర్ రెడ్డి గారు , మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ యాతం యాదయ్య గారు ,వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు తోట సంతోష్ రెడ్డి, నిమ్మల శ్రీకాంత్ గౌడ్ ,పాలు బాయ్ లక్ష్మణ్, ఏనుగు మోహన్ రెడ్డి, గూడూరు చంద్రశేఖర్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, పెత్తుల పుల్లారెడ్డి, మరియు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు

# వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో 39వ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు



**మహేశ్వరం,సెప్టెంబర్ 15 (డీకే చాటింపు)**ఆర్కే పురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీలో వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘము అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్ర శేఖర్ గుప్తా గారిఆధ్వర్యంలో మహాగణపతి 39వ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మొదటి రోజు పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అష్టలక్ష్మి దేవాలయం చైర్మెన్ నాగమల్ల శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి అయిత అంజయ్య, కోశాధికారి కృష్ణయ్య, ఉత్సవ కమిటీ కన్వీనర్ వెంపటి కృష్ణమోహన్, చిలుక ఉపేందర్ రెడ్డి, గౌరిశెట్టి. అరుణ్ కుమార్, వనమా సుదర్శన్, గ్రంధి రమేష్, తమన్నా శ్రీధర్, దండు రాజు, గందే శ్రీకాంత్, గౌరీ శంకర్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పి.శ్రీకాంత్, కృష్ణ మూర్తి, రామ స్వామిలిబి గార్లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మావోయిస్టు డివిజన్ కమిటీ సభ్యురాలు నక్క సుశీలరాణి అలియాస్ లత లొంగుబాటు

### - ప్రభుత్వం ద్వారా 5 లక్షల చెక్కు కమిషనర్ ద్వారా పంపిణీ






**నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 15 (డీకే చాటింపు)**:మహిళా మావోయిస్టు డివిజన్ కమిటీ సభ్యురాలు నక్క సుశీలరాణి అలియాస్ లత (57)ఈ రోజు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య ఎదుట లొంగిపోయారు. నిజాంబాద్ జిల్లా బోధన్ లోని శంకర్ నగర్ ప్రాంతానికి చెందిన నక్క సుశీల రాణి 1990 ప్రాంతంలో నక్సలిజంలో చేరి అంచలంచెలుగా ఎదిగి డివిజన్ సభ్యురాలుగా పనిచేశారు. ఎడ్యుకేషన్ కమిటీ సభ్యురాలిగా చత్తీస్గఢ్ ప్రాంతంలో పనిచేశారు. వివిధ దళాలలో పనిచేసి ,జనజీవన స్రవంతిలో కలవాలని నిజాంబాద్ పోలీసులు వద్ద ఈరోజు లొంగిపోయారు.


# బెల్లంపల్లి డివిజన్ ఆర్య వైశ్య సంఘం ఎన్నికల కన్వీనర్ గా రేణికుంట్ల శ్రీనివాస్



**బెల్లంపల్లి (డీకే చాటింపు )**మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం మంచిర్యాల జిల్లాలోని రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్లో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ఇప్పటివరకు ఎన్నికలు కానీ పట్టణ మండల ఆర్యవైశ్య సంఘాల ఎన్నికలను నిర్వహించాలని సమావేశంలో పాల్గొన్న ముఖ్యఅతిథి తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి ముక్తా శ్రీనివాస్ గ మహాసభ ప్రత్యేక సలహాదారు నలుమాసు కాంతయ్య తెలియడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి డివిజన్లోని పట్టణ మండలాల ఎన్నికల నిర్వహించడానికి జిల్లా మాజీ అధ్యక్షుడు రేణి కుంట్ల శ్రీనివాస్ ని కన్వీనర్ గా నియమిస్తూ వారితోపాటు జిల్లా కోశాధికారి కౌటారం సత్యనారాయణ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి పాత భాస్కర్, కోశాధికారి మంచాల రత్నాకర్, యువజన విభాగం అధ్యక్షులు బాల సంతోష్ ల ను నియమిస్తూ వీరు నెల రోజులలో బెల్లంపల్లి డివిజన్లోని మండలాల్లో పట్టణాల్లో ఎన్నికలు నిర్వహిస్తూ సభ్యత్వాన్ని కూడా పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు

# టి పి సి సి ,అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన

### - టి పి సి సి తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి



మహేశ్వరం, సెప్టెంబర్ 15 (డీకే చాటింపు)తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టి పి సి సి , అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రెండు సంవత్సరాల కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా వారికీ గాంధీ భవన్ లో కలసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజెసిన టి పి సి సి తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి

డీకే సారధ్యంలో
చాటింపు
తెలంగాణ దిన పత్రిక
బుధవారం, సెప్టెంబర్,16, 2026

## కనుమరుగవుతున్న కట్టడాలు..!

ప్రపంచ సాంస్కృతిక వారసత్వ దినోత్సవం ప్రతి ఏట ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. వారసత్వ పరిరక్షణ అంశాల ఆధారం గా 1984, జనవరి 27న నాటి భారతదేశ ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చైర్మన్‌గా భారత జాతీయ సంస్కృతి వారసత్వ సంస్థ (ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ – ఇంటాక్) అనే సంస్థ ఏర్పాటు చేయబడింది. దీనికి తోడుగా, భారతదేశ వారసత్వ సంపద విలువ, వాటి పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కలిపించేందుకు 'భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ', 'రాష్ట్ర పురావస్తు శాఖ'లకు బాధ్యతలు అప్పగించ బడ్డాయి. అవి భక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తు శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరమున పరి వ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకుని పోయినా, ఉత్సాహవంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకుల లో అక్కడక్కడ నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగులోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్టమొదటి రాజ వంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతము అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. శ్రీముఖుని కి చెందిన నాణాలను, ధర్మపురి వాస్తవ్యుడైన చారిత్రక పరిశోధకుడు కీర్తిశేషులు సంగనభట్ల నరహరిశర్మ కనుగొన్నాక, శాతవాహన వంశానికి మూల పురుషుడు అనదగిన శ్రీముఖుడు, కోటిలింగాల రాజధానిగా చేసుకొని పరిపాలించాడని రుజువైనాక, చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మత మై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడం లో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెనవేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల చత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్టలేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షీ భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజాప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్ఛామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజకవర్గంలోని పాషా యిగాం బౌద్ధ స్తూపం, ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తుపూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాతవాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపాన్ని కి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నాగ సింపీ యకాయ, జమజోరాగ బ్రహ్మ లేఖలు, స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం – కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్నపూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిజ్ఞాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్టమౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది.

విలేకరులు కావలెను
రాజకీయ సంచలనాలకై
ప్రతీకగా నిలిచిన
డీకే సారధ్యంలో
చాటింపు
తెలంగాణ దినపత్రిక
డీకే సారధ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.
సంప్రదించండి :
సెల్ : 9603754136 - 7386287837

# తెలంగాణ రక్షణ సేన నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా నవీన్ రెడ్డి

## మంథని నవీన్ రెడ్డి ఎర్ర జొన్నల రైతు ఉద్యమ కారుడు




నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 15(డీకే చాటింపు): నిజమాబాద్ జిల్లా తెలంగాణ రక్షణ సేన పార్టీ జిల్లా నూతన అధ్యక్షుడిగా నవీన్ రెడ్డి ని రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలోని మంథని గ్రామానికి చెందిన ప్రముఖ ఎర్ర జొన్నల ఉద్యమకారుడు, యువ నాయకుడు నవీన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రక్షణ సేన అధ్యక్షురాలు నాపైన నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిందనీ జిల్లాలో పార్టీ బలోపేతం కొరకు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో ఈ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాధ్యతలను అప్పగించిన పార్టీ అగ్రనాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎర్ర జొన్నల రైతుల హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం చేసిన పోరాటాల తరహాలోనే,ఇకపై జిల్లాలోని ప్రజల, రైతుల, యువత సమస్యలపై నిరంతరం పోరాడుతానని ఆయన స్పష్టం చేశారు.జిల్లాలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను ఆదరించి, ఆశీర్వదించిన మంథని గ్రామ ప్రజలకు, ఆర్మూర్ డివిజన్ నియోజకవర్గ ప్రజలకు, జిల్లా వ్యాప్తంగా ఉన్న అభిమానులకు, పార్టీ శ్రేణులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేశారు. నవీన్ రెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల మంథని గ్రామ ప్రజలు, యువకులు, రైతు సంఘాల నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# నిత్యావసర సరుకులు అందజేసిన థర్డ్ బెటాలియన్




రంగారెడ్డి, సెప్టెంబర్ 15, డీకే చాటింపు:– ప్రార్థించే చేతులకన్న సాయం చేసే చేతులు మిన్న మానవ సేవ మాధవ సేవ గా భావించిన రక్షణశాఖ మూడవ బెటాలియన్ అధికారులు సిబ్బంది అంధ విద్యార్థులకు అన్నము, నిత్యావసర సరుకులు పంపిణీ చేసి వారి సేవా తత్వాన్ని ఇతరులకు ఆదర్శంగా తెలియజేయడం జరిగింది. ఇబ్రహీంపట్నం వినోబా నగర్ లోని స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ అంధ విద్యార్థుల కోసం నిర్వహించబడుతున్న ఉచిత వసతి గృహానికి థర్డ్ బెటాలియన్ కంపెనీ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కమాండెంట్ జమీల్ పాషా, అసిస్టెంట్ కమాండెంట్ వీరయ్య అలాగే డి కంపెనీ ఓసి ఆర్ఎస్ఐ మహేష్, ఆర్ఎస్ఎస్ సిహెచ్ మహేష్ అదే విధంగా మన ఫౌండేషన్ అధ్యక్షుడు వందనం రాజు అలాగే వైస్ ప్రెసిడెంట్ దంతోజు శ్రీనివాస్ చారి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధ విద్యార్థుల కోసం 3వ బెటాలియన్ డి కంపెనీ సిబ్బంది ముందుకు వచ్చి వంట సరుకులు అందించడం ఎంతో అభినందనీయం, ఆదర్శనీయం అన్నారు. అంధ విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవడం మానవత కు నిదర్శనం గా మిగిలి పోతోంది అన్నారు.విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత మందికి స్ఫూర్తి అని తెలియజేశారు. అదేవిధంగా స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ విద్యార్థుల భవిష్యత్తులో తోడ్పాటు అవుతుంది ఈ కార్యక్రమంలో పాల్గొని సహాయం అందించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. యువత చేయించేది మానవతా అనే ఆశయంతో సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాము అనంతరం ఫౌండేషన్ నిర్వాహకులు విద్యార్థులు 3వ బెటాలియన్ డి కంపెనీ కమాండెంట్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఖమ్మం లో జరిగే ఏఐకేఎంఎస్ జాతీయ 4వ, మహాసభలను విజయవంతం చేయండి




నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 15 (డీకే చాటింపు): అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జాతీయ 4వ, మహాసభలు సెప్టెంబర్ 28,29,30 ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామని అట్టి మహాసభలకు రైతు, రైతు కూలీలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య కోరారు. మహాసభ పోస్టర్లను జిల్లా కేంద్రంలోని ఎన్. ఆర్. భవన్ లో జిల్లా కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి లు కలిసి ఆవిష్కరించారు. రైతు పంటలకు ధరలు లేక పెట్టుబడి ఖర్చులు పెరిగి మన దేశ రైతులను నిలువు దోపిడీకి మరియు అప్పుల చక్రబంధంలో చిక్కుక పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కనీసం ఎం. ఎస్. పి.( మీరా ) మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని పార్లమెంటులో తీసుక రావడంలో తీవ్రంగా విఫలమయ్యారని వారు అన్నారు .ఇటీవల విద్యుత్ చట్టం, విత్తన చట్టం, వి రామ్ జి, చట్టాలను తీసుకువచ్చిన ఈ చట్టాల వల్ల రైతులు తమ భూముల నుండి బేధకల్ అయితారని రైతులు భూముల నుండి కూలీలు ఉపాధి నుండి దూరమవుతారని కావున నరేంద్ర మోడీ తీసుకువచ్చిన నూతన చట్టాలను తక్షణమే రద్దు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇలాంటి సంక్షోభ సమయంలో ఈ మహాసభలకు ప్రత్యేకత ఉన్నదని రాబోయే రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో, పాలకవర్గాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రైతులందరినీ ఐక్యపరిచి బలమైన రైతాంగ ఉద్యమాలను నిర్మించడానికి తగిన కర్తవ్యాలను ప్రణాళికను ఈ సభలో రూపొందించుకుంటామని వారు తెలిపారు.కావున ఈ మహాసభలు విజయవంతం చేయడానికి జిల్లా నుండి రైతు, రైతు– కూలీలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, ఉపాధ్యక్షులు బి. సాయిలు, జిల్లా నాయకులు అగ్గు చిన్నయ్య, రాపాని గంగాధర్,అనంతయ్య, నరసగౌడ్, రామా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# భారీగా వీసాల రిజెక్ట్...




న్యూఢిల్లీ, : అగ్రరాజ్యం అమెరికా వెళ్లాలి.. డాలర్లు సంపాదించాలి అనేది ఒకప్పుడు సంపన్నుల కల.. కానీ ఇప్పుడు మధ్య తరగతి వారు కూడా అమెరికా వెళ్తున్నారు. అయితే డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక సీన్ మారిపోయింది. వీసా ఆంక్షలు, నిబంధనలతో అమెరికా వెళ్లేందుకు చాలా మంది వెనుకాడుతున్నారు. అయితే ట్రంప్ రాకముందు కూడా పరిస్థితి ఇలాగే ఉంది. 2024లో ప్రపంచ దేశాలకు చెందిన చాలా వీసాలు తిరస్కరణకు గురయ్యాయి. 2024లో అమెరికా బీ1/బీ2 వీసాలు (బిజినెస్, టూరిజం) తిరస్కార రేట్లు ప్రపంచవ్యాప్తంగా భిన్నంగా ఉన్నాయి. లైచెన్‌స్టీన్, మోనాకో వంటి దేశాల్లో 0%తోపాటు, భారత్ 16.32%తో మధ్యస్థ స్థాయిలో ఉంది. ఈ డేటా ఆర్థిక స్థితి, రాజకీయ సంబంధాలు, ఇమ్మిగ్రేషన్ రిస్క్‌లపై ఆధారపడి ఉంది.చాలా అధిక ఆదాయ దేశాలు తక్కువ తిరస్కారాలు ఎదుర్కొన్నాయి. ఇవి స్థిరమైన ఆర్థిక వ్యవస్థలు, తక్కువ ఇమ్మిగ్రేషన్ రిస్క్ కలిగి ఉన్నాయి. తక్కువ ఆదాయ దేశాల వీసాలు ఎక్కువగా తిరస్కరణకు గురయ్యాయి. లైచెన్‌స్టీన్, మొనాకో, నార్త్ కొరియా కు చెందిన ఒక్క వీసా కూడా ఆమోదం పొందలేదు. యూఏఈ 1.46 శాతం, జపాన్ 5.76 శాతం, సౌదీ అరేబియా 7.89 శాతం వీసాలు తిరస్కరణకు గురయ్యాయి.భారత్ 16.32%తో 18వ స్థానంలో ఉంది. యూరప్ దేశాలు (ఫ్రాన్స్ 8.50%, జర్మనీ 10. 02%) కంటే ఎక్కువ కానీ చైనా (25.37%), పాకిస్తాన్ (45.65%) కంటే మెరుగు. భారతీయుల్లో ఐటీ ప్రొఫెషనల్స్, విద్యార్థులు ఎక్కువగా అప్లై చేస్తున్నారు. డాక్యుమెంట్లు, ఆర్థిక నిరూపణలు బలంగా ఉంటే సక్సెస్ రేటు పెరుగుతుంది. సంఘర్షణలు, పేదరికం, ఇమ్మిగ్రేషన్ చరిత్ర కారణంగా కొన్ని దేశాల్లో 50% మించి తిరస్కారాలు జరిగాయి. ఇరాన్ 55.54 శాతం, కెనడా 56.35 శాతం, ఆఫ్ఘనిస్తాన్ 48.89 శాతం, నైజీరియా 46.51 శాతం, పాకిస్తాన్ 45.65 శాతం వీసాలు తిరస్కరణకు గురయ్యాయి. కెనడా వంటి అధిక ఆదాయ దేశం కూడా అధిక రేటు ఉండటం ఆశ్చర్యకరం హెచ్?1బీ వీసాలపై యూఎస్‌కు వెళ్లి బీ1/బీ2 అప్లై చేసే ట్రెండ్ కారణం.వీసా ఇస్తే అమెరికాలోనే స్థిరపడతారనే అనుమానం(భారత్, చైనా వంటి దేశాల్లో ఎక్కువ). ఉద్యోగం, ఆదాయం నిరూణ లేకపోవడం, అసంపూర్ణ పత్రాలు, పారికార్డులు, యుద్ధాలు, అస్తిరణ(ఆఫ్ఘన్, ఇరాన్) తదితర కారణాలతో అమెరికా వీసాలు తిరస్కరిస్తోంది. స్విట్జర్లాండ్, సింగపూర్ వంటి దేశాలు తక్కువ రేట్లు కలిగి ఉంటే, భారతీయులు బలమైన టైస్ (ఫ్యామిలీ, జాబ్) చూపించాలి.ఈ డేటా అమెరికా వీసా పాలసీల ప్రపంచ డైనమిక్స్‌ను తెలియజేస్తుంది. భారత్ మెరుగైన స్థానంలో ఉన్నప్పటికీ, మరింత చైతన్యం అవసరం.

## కలెక్టరేట్ లో ట్రైనీ కలెక్టర్ ఆధ్వర్యంలో వినాయకునికి పూజలు



నిజామాబాద్, సెప్టెంబర్ 15 (డీకే చాటింపు): వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణం(కలెక్టరేట్)లో ప్రతిష్టించిన వినాయకుడికి మంగళవారం అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ప్రసాదం స్వీకరించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొనగా, వేద బ్రాహ్మణులచే సాంప్రదాయబద్ధంగా పూజాదికాలు జరిపించారు కలెక్టరేట్ లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. విఘ్నాలు తొలగించే ఆది దేవుడు విఘ్నేశ్వరుని కృపతో అంతటా శాంతి సౌభాగ్యాలు సమకూరాలని అదనపు కలెక్టర్ భుజంగరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వినాయకుడికి పూజలు నిర్వహించిన మామిడి జగన్నాథ్ రెడ్డి



ఎల్బీనగర్, సెప్టెంబర్ 15, డీకే చాటింపు:–గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగాలింగోజిగూడ డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలోని హనుమాన్ దేవాలయం నందు ప్రతిష్టించిన వినాయకుడికి ఘనంగా పూజలు నిర్వహించిన భారత రాష్ట్ర సమితి(భారాస) సీనియర్ నాయకులు మామిడి జగన్నాద్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నాలు తొలగించాలని కోరుతూ ప్రతి పని ప్రారంభం లోనూ నిర్వహించే అన్ని పూజలలో కెల్ల మొదటి పూజ ఆ విఘ్నేశ్వర స్వామి పూజ నిర్వహించడం ఆనవాయితీ శుభప్రదం గా దిగ్విజయం చేస్తుంది అన్నారు. నవరాత్రులు అత్యంత వైభవోపేతంగా జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలు దేశ సమైక్యతకు నిదర్శనం అన్నారు. అనంతరం ఆయనకుదేవాలయం చైర్మన్ శంకర్ శాలువా కప్పి దైవప్రసాదాన్ని అందజేస్తూ సన్మానం చేయడం జరిగింది.


## గణనాథుడికి మొదటి రోజు పూజలు నిర్వహించిన వక్కలంక అన్నపూర్ణ శ్రీనివాస్ రావు., సురేష్ కుమార్ సరిత





ఎల్బీనగర్, సెప్టెంబర్ 15 (డీకే చాటింపు) డాక్టర్స్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ వారు శ్రీ శివ సూర్య రామాలయ ప్రాశీగణములో మట్టి విగ్రహ దాతలు ఎ.నాగేశ్వర రావు శారదా, లేంకజ్ కుమార్, మహాలక్ష్మి, శ్రీ సిద్ది బుద్ది గణపయ్యను (మట్టి గణ నాధుని ) ఏర్పట్లు చేసి మొదటి రోజు పూజలు నిర్వహించిన వారు వక్కలంక అన్నపూర్ణ శ్రీనివాస్ రావు., సురేష్ కుమార్ సరిత, నాగేశ్వర్ రాధిక, పూజలో పాకుగొన్నవారు, పండితులు డింగరి రామాచార్యులు, జనార్దన్ రెడ్డి, వన్నాడీ శ్రీనివాస్ సునీత, దయాకర, శివరామ్, కృష్ణ, సంధ్య, వాణి, అనంతరెడ్డి, ఆంజనేయులు, రామన్ గౌడు, కృష్ణమూర్తి, రావు, స్వరూప్ రాజ్, సురేందర్.రాజకుమార్ కొంత మంది వచ్చి వెళ్లారు పేర్లు తెలియక వ్రాయలేదు.సర్వేజనా సుఖినోభవంతు

## ఆలూర్ లో 1000 స్టీల్ ప్లేట్స్ పంపిణి చేసిన సర్పంచ్ ముక్కెర విజయ్



**ఆర్మూర్ విలేఖరి సెప్టెంబర్ 15 డీకే చాటింపు ):**ఆర్మూర్ డివిజన్ పరిధిలోని ఆలూర్ గ్రామ సర్పంచ్ పర్యావరణాన్ని కలిసితం చేస్తున్న ప్లాస్టిక్ మహమ్మారిని పరద్రోలి ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని నిరోదించాలని తెలిపారు అన్ని శుభాకార్యలకు ప్రజలు స్టీల్ ప్లేట్స్ వాడాలని గ్రామానికి 1000 ప్లేట్స్ పంపిణి చేసారు జిల్లాలో ఆలూర్ గ్రామం ప్లాస్టిక్ రహిత గ్రామం గా పేరు తేవాలని సర్పంచ్ విజయ్ గ్రామ ప్రజలకు తెలియజేశారు

# చెన్నూర్ ను ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం





మంచిర్యాల్ (డీకే చాటింపు): చెన్నూర్ ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని, 2027 జూలైలో జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూర్ లో పుష్కర ఘాట్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, నీటిపారుదల శాఖ అధికారి విష్ణు, మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ లతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... గోదావరి పుష్కరాలు 2027 కొరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనుల కొరకు 1 వేయి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని,హోహోఇందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చెన్నూర్ లో పుష్కరాలు, మౌలిక వసతుల అభివృద్ధి కొరకు 70 కోట్ల రూపాయలతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. సుమారు 8 కోట్ల రూపాయలతో పుష్కర ఘాట్లు, స్నానపు గదులు, రహదారులు తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, పుష్కరాలకు దాదాపు 1 లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా రోడ్లు, త్రాగునీరు, పారిశుధ్యం, లైటింగ్, పార్కింగ్ తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గోదావరి రోడ్డుతో పాటు చెన్నూర్ పట్టణంలోని రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, అంబేద్కర్ విగ్రహం నుంచి చెన్నూర్ వరకు సుమారు 5 కోట్ల 50 లక్షల రూపాయలతో రోడ్డు విస్తరణ, లైటింగ్ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోయిన చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా షాపులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, పేదలు, చిరు వ్యాపారులకు ప్రయోజనం కలిగేలా 1 కోటి 20 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద సుమారు 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి ఇంటికి నల్లా ద్వారా త్రాగునీరు అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. చెన్నూర్ పెద్ద చెరువును సుమారు 17 కోట్ల రూపాయలతో చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, శివ్వారం గోదావరి మొసళ్ల మడుగు ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని, కాళేశ్వరం, ధర్మపురి, బాసర, భద్రాచలం, కోటిలింగాల, చెన్నూర్ లోని అంబ అగస్తేశ్వర ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పుష్కరాల నాటికి ఆలయాలు, పుష్కర ఘాట్లు, రోడ్లు తదితర అభివృద్ధి పనులు పూర్తి చేసి భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. చెన్నూర్ లో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని ఈ నెలలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అనంతరం పుష్కర ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో భూమిపూజ నిర్వహించారు. చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు బొక్కలగూడెంలో గౌడ సంఘం కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేశారు. సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో కమ్యూనిటీ భవనం నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పేద గౌడ కులస్తులలో ఇందిరమ్మ ఇళ్లు లేని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఇళ్ల సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సన్న బియ్యం పంపిణీ తదితర అంశాలపై మంత్రి సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతంలోని 5వ వార్డులో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు షేర్ ద విజన్ - ఖమ్మం సంస్థ ప్రతినిధి పి.నారాయణ అందజేసిన వాటర్ బాటిల్, నోట్ పుస్తకాలు, క్రీడా సామగ్రి లతో కూడిన కిట్లను జిల్లా కలెక్టర్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, షేర్ ద విజన్ సంస్థ సభ్యుల తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కిట్లు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో రూఫింగ్ పనుల కొరకు 30 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులు మంజూరు చేయడం జరిగిందని, విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రమైన త్రాగునీటి కొరకు ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, కాస్మెటిక్ ఛార్జీలు, క్రీడా సామగ్రి తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెస్ చార్జీలను 40 శాతం పెంచడం జరిగిందని, ఉపాధ్యాయుల నియామకం చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ మండలం సోమనపల్లిలో ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులు అందుబాటులోకి వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చెన్నూర్ లో డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్ పథకం ద్వారా విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెరిగిందని తెలిపారు. సోమనపల్లిలో సుమారు 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 100 మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఆర్.ఓ. ప్లాంట్ల ఏర్పాటు, నాణ్యమైన ఆహారం, యూనిఫాంలు తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, సొంత భవనాలు లేని పాఠశాలలకు సొంత భవనాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఏకరూప దుస్తులు, పుస్తకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో లెర్నింగ్ అవుట్‌కమ్స్ మెరుగ్గా ఉన్నాయని, ఇదే స్థాయిని కొనసాగించేలా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గంటకు 12 నిమిషాలు మాత్రమే యాడ్స్

## టీవీ ప్రసార సంస్థలకు ట్రాయ్ ఆదేశాలు జారీ
## ఆదాయం తగ్గి మనుగడ కష్టమవుతుందని
## టీవీ చానళ్ల యాజమాన్యాల ఆందోళన



చెన్నై, : టెలివిజన్ ప్రసారాల కంటెంట్‌ని నియంత్రించే ప్రయత్నంలో భాగంగా టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా(ట్రాయ్) టెలివిజన్ ప్రసార సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. గంటకు 12 నిమిషాలకు మించి వ్యాపార ప్రకటనలను ప్రసారం చేయరాదన్న నిబంధనకు తప్పనిసరిగా కట్టుబడి ఉండాలని ట్రాయ్ ఆదేశించింది. ఈ వ్యవహారం కోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ పరిమితి నిబంధనను అమలు చేయాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ నిబంధన ఇప్పటికీ అమల్లో ఉందని, దీన్ని ప్రసార సంస్థలు పాటించక తప్పదని ట్రాయ్ అధికారి ఒకరు తెలిపారు. టీవీ ప్రసార సంస్థలపై కఠిన చర్యలు వద్దని మాత్రమే ఢిల్లీ హైకోర్టు ఆదేశించి స్టే ఇచ్చిందే తప్ప గంటకు 12 నిమిషాల వ్యాపార ప్రకటనల పరిమితిపై ఎటువంటి స్టే ఇవ్వలేదని ఆ అధికారి చెప్పారు. ట్రాయ్ నిబంధనల ప్రకారం కూడా గంటకు 10 నిమిషాల వాణిజ్య ప్రకటనలు, మరో 2 నిమి షాలు సొంత చానెల్ ప్రచారానికి సంస్థలు సమయం కేటాయించాల్సి ఉంటుంది. ట్రాయ్ కొత్త నిబంధనలు టెలివిజన్ ప్రసార మీడియాకు చెందిన ఆదాయంపై తీవ్ర ప్రభావం చూపుతుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ గణాంకాలు సూచిస్తున్నాయి. చందాలు, వాణిజ్య ప్రకటనల ఆదాయం పైనే కంపెనీలు మనుగడ సాగిస్తున్నాయి. ఇలాంటి సమయంలో వాణిజ్య ప్రకటనల సమయాన్ని తగ్గించడం వల్ల ఆదాయం మరింత పడిపోతుందని సీనియర్ బ్రాడ్‌కాస్టింగ్ ఎగ్జిక్యూటివ్ ఒకరు ఆందోళన వ్యక్తం చేశారు.

# 25 ఎకరాలు కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతి

తిరుమల, : కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి వైభవాన్ని ఈశాన్య భారతదేశంలో మరింత విస్తరించే దిశగా కీలక ముందడుగు పడింది. గువాహటి నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రం నిర్మాణం సాకారం కానుంది. అసోంలో అద్భుత దేవాలయ నిర్మాణానికి అక్కడి ప్రభుత్వం సహకారం అందించనుంది. ఆలయ నిర్మాణానికి తొలుత నిర్ణయించిన 10.8 ఎకరాల భూమికి బదులుగా 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం నిర్ణయించింది. అస్సాం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన సంప్రదింపుల అనంతరం ఈ కీలక నిర్ణయం వెలువడిం ది. గువాహటి సమీపంలోని కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో 10.8 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం గతంలోనే అంగీకారం తెలిపింది. అయితే డిసెంబర్ 7న అస్సాం ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కేకే ద్వివేది టీటీడీ ఛైర్మన్‌కు లేఖ రాస్తూ గువాహటిలోని గర్చుక్ ప్రాంతంలో ఇప్పటికే ఉన్న శ్రీవారి ఆలయం మరియు సాంస్కృతిక సముదాయం నిర్వాహకుల సూచనలను ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో టీటీడీ శ్రీ వేంకటేశ్వర ఆలయం నిర్మిస్తే, అక్కడ ఉన్న ఆలయ ప్రయోజనాలకు భంగం కలగవచ్చని వారు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని అస్సాంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సిల్చార్ లేదా డిబ్రూగఢ్ నగరాల్లో ఏర్పాటు చేయాలని అస్సాం సీఎం అదనపు ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ విషయా న్ని టీటీడీ ఛైర్మన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన ఈనెల 18న అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మకు లేఖ రాశారు. దేశంలోని ప్రతి రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం ఒక శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని స్థాపించడం ద్వారా హిందూ సనాతన ధర్మం, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మహిమను విస్తరించాలన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు టీటీడీ నిబద్ధతగా ఆ లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కొత్త రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 25 ఎకరాల భూమిని కేటాయించిన విషయాన్ని అస్సాం ముఖ్యమంత్రికి గుర్తు చేస్తూ, సిల్చార్ లేదా డిబ్రూగఢ్ బదులుగా అస్సాం రాజధాని గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈశాన్య భారతదేశానికి గువాహటి ప్రధాన కేంద్రంగా ఉన్నందున, భక్తుల సౌకర్యాలు, నిత్య అన్నదానం వంటి ధార్మిక కార్యక్రమాలతో కూడిన దివ్యక్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికి సుమారు 25 ఎకరాల భూమిని కేటాయించాలని సిఫార్సు చేశారు. అస్సాం ప్రభుత్వం ఆర్థిక సహకారం కూడా అందించాలని ఏపీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన సూచనలకు సానుకూలంగా స్పందించిన అస్సాం ముఖ్యమంత్రి గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. అలాగే ప్రతిపాదిత ప్రాజెక్టు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందించేందుకు అంగీకరిం చారు. ఈ అంశాన్ని సౌహార్దపూర్వకంగా పరిష్కరించినందుకు ఆంధ్ర ప్రదేశ్ , అస్సాం రాష్ట్రాల ముఖ్యమంత్రులకు టీటీడీ ఛైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. భూమి కేటాయింపునకు సంబంధించిన విధివిధానాలను పూర్తి చేసి,ఈశాన్య భారతదేశంలో తొలి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించేందుకు అస్సాం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటామని తెలియజేశారు.

# సరిహద్దులు దాటుతున్న సబ్సిడీ బియ్యం..!

జయశంకర్ భూపాలపల్లి.: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం స్మగ్లర్లకు వరంలా మారింది. సబ్సిడీ బియ్యం సరిహద్దులు దాటుతున్న రాష్ట్ర సరిహద్దుల్లోని అధికారుల్లో చలనం లేదు. కాళ్ళు లేని బియ్యం స్మగ్లర్ యదేచ్ఛగా పేదల బియ్యంను లారీల్లో తరలిస్తున్న కండ్లున్న అధిక్షరులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నింస్తున్నారు. పిడిఎస్‌రైస్ అక్రమ సరఫరాలో సమూల మార్పులు తీసుకొచ్చిన అక్రమ వ్యాపారం మాత్రం ఆగడం లేదు. పొరుగు రాష్ట్రాల్లో దొడ్డు బియ్యానికి ఎక్కువ డిమాండ్ ఉండడంతో ఇంతకాలం స్మగ్లర్లు ఇష్ట రాజ్యాంగా నడిపింది. అయితే రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యానికి బదులుగా సన్నబియ్యం సరఫరా చేసినట్లయితే లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటారని భావించింది రాష్ట్ర ప్రభుత్వం. ఇందులో భాగంగా సన్న బియ్యం సరఫరాచేయడం మొదలుపెట్టింది. ఆహార భద్రతల కార్డులు ఉన్నవారికి సన్న బియ్యం సరఫరా చేస్తుండడంతో అవి దారి మళ్లె అవకాశం ఉండదని వేసిన అంచనాలు మహారాష్ట్రకు చెందిన ఒక బడా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారి తలకిందుల చేసి ప్రభుత్వాన్ని బురిడీ కొట్టించాడు. గతంలో 18రూపాయలకు కిలో చొప్పున దొడ్డుబియ్యం కొనుగోలు చేసిన అక్రమ వ్యాపారస్తులు సన్నబియాన్ని మాత్రం 24రూపాయల చొప్పున కొనుగోలు చేస్తున్నట్టుగా సమాచారం. దొడ్డు బియ్యం స్మగ్లర్ల ద్వారా రవాణా కాగా ఇప్పుడు 40 శాతం వరకు పిడిఎస్ రైస్ అక్రమ రమణా అవుతున్నట్టుగా సమాచారం. సన్న బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీస్మగ్లింగ్ జరుగుతుందన్న సమాచారం అందుకున్న తెలంగా ణసివిల్ సప్లై విజిలెన్స్ విభాగం అధికారులు మొదట్లో దాడులు చేశారు.

# హస్తినపై మనస్సులో.. అమరావతిలో తనువు

ఏలూరు, : డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఎమ్మెల్యే పదవి పట్ల సంతృప్తిగా లేరు. ఆయన చూపంతా హస్తినపైనే ఉంది. గత ఎన్నికల సమయంలో రఘురామ కృష్ణరాజు నరసాపురం పార్లమెంటు టిక్కెట్ కోసం చివర వరక ప్రయత్నించారు. అయితే అది బీజేపీ కోటాలోకి వెళ్లిపోవడంతో ఆయనకు ఎక్కడో ఒకచోట స్థానం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఉండి శాసనసభ నుంచి టీడీపీ పోటీ చేయించింది. గెలిచిన తర్వాత డిప్యూటీ స్పీకర్ పదవిని అప్పగించింది. కేబినెట్ ర్యాంకు పదవి అయినప్పటికీ ఆయన మనసంతా ఢిల్లీపైనే ఉంది. వచ్చే ఎన్నికల నాటికి తాను పార్లమె ంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆయన భావిస్తున్నట్లే కనపడుతుంది. ఆయన తన సన్నిహితుల వద్ద చేస్తున్న వ్యాఖ్యలు క డా ఇలాగే ఉంటున్నాయి.ఆయన తన సన్నిహితుల వద్ద చేస్తున్న వ్యాఖ్యలు క డా ఇలాగే ఉంటున్నాయి. అయితే అప్పటికే ఉండి నియోజకవర్గానికి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మంతెన రామరాజు ను ఒప్పించి రఘురామ కృష్ణరాజుకు టీడీపీ నాయకత్వం ఆ సీటును కేటాయించింది. మంతెన రామరాజుకు నామినే టెడ్ పోస్టు ఇచ్చింది.

# ఇండియా వైపు అమెరికన్ కంపెనీలు

ఒకప్పుడు అమెరికా కంపెనీలు భారతదేశంలో పెట్టుబడి పెట్టడానికి అంతగా ఆసక్తిని చూపించేవి కాదు. ఒకవేళ పెట్టుబడులు పెట్టినప్పటికీ అనేక రకాల షరతులతో ఇక్కడికి వచ్చేవి. మనదేశంలో స్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడకపోవడం వల్ల విదేశీ పెట్టుబడిదారులలో నమ్మకం ఉండేది కాదు. దీంతో కంపెనీలు ఏర్పాటు కాకపోవడంతో దేశానికి అంతగా ఆదాయం ఉండేది కాదు. 2014 నుంచి ఇప్పటివరకు దేశంలో స్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడటం వల్ల పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగింది. దీనికి తోడు ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలు కంపెనీలకు అనుకూలంగా ఉంటున్నాయి. ముఖ్యంగా అమెరికన్ కంపెనీలు భారతదేశంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి.అమెరికన్ కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ కు ఏ మాత్రం ఇష్టం లేదు. అందువల్లే భారత్ మీద నిత్యం చిమ్ముతూనే ఉన్నాడు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టకుండా అమెరికా కంపెనీలను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నాడు. 145 కోట్ల వినియోగదారుల మార్కెట్ ఉన్న భారతదేశంలో పెట్టుబడులు పెట్టకపోతే తమకు లాభాలు రావని అమెరికన్ కంపెనీలు భావించి.. మనదేశంలో భారీగా పెట్టుబడి పెడుతున్నాయి. మైక్రోసాఫ్ట్ నుంచి మొదలు పెడితే అమెజాన్ వరకు అన్ని కంపెనీలు భారతదేశానికి క్యూ కడుతున్నాయి.అమెజాన్ ఇప్పటికే భారత దేశంలో విస్తృతంగా వ్యాపార కార్యకలాపాలు సాగిస్తోంది.. మరో మూడు లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి ఆ కంపెనీ ముందుకు వచ్చింది. మైక్రోసాఫ్ట్ కూడా 1,50,000 కోట్లతో పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చింది. గూగుల్ కూడా అత్యంత విలువైన డాటా సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. భవిష్యత్తు కాలంలో ఇంకా ఎక్కువ స్థాయిలో కార్యకలాపాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని గూగుల్ ప్రకటించింది.. వాస్తవానికి ఈ మూడు సంస్థలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి ముందు.. ఆ కంపెనీ ప్రతినిధులను ట్రంప్ కలిశాడు.. మనదేశంలో పెట్టుబడులు పెట్టకుండా నిలిపివేయడానికి ప్రయత్నించాడు. కానీ ఆ కంపెనీలు ఏమాత్రం అందుకు ఒప్పుకోలేదు.అమెరికన్ కంపెనీలు భారతదేశంలోకి విపరీతంగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో ట్రంప్ ఏమాత్రం సహించలేకపోతున్నాడు. భారతదేశం మీద ఏదో ఒక రకంగా విమర్శలు చేస్తూనే ఉన్నాడు.. అమెరికన్ కంపెనీలను తీవ్రస్థాయిలో తప్పుపడుతున్న ట్రంప్.. తన రియల్ ఎస్టేట్ కంపెనీ ద్వారా ఇండియాలోనే పెట్టుబడులు పెడుతుండడం విశేషం. ఇప్పటికే హైదరాబాదులో ట్రంప్ టవర్స్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని మొదలుపెట్టాడు అమెరికా అధ్యక్షుడు.

భవిష్యత్ కాలంలో తన వ్యాపారాన్ని ఇంకా పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. కానీ అమెరికన్ కంపెనీలను మాత్రం నిలువరిస్తున్నాడు.ట్రంప్ కు షాక్ ఇస్తూ అమెరికన్ కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం వల్ల.. ఆర్థిక రంగం సమూల మార్పులకు గురవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం భారత్ ప్రపంచ ఆర్థిక శక్తులలో నాలుగో స్థానంలో ఉంది. ఇదే స్థాయిలో అమెరికన్ కంపెనీలు పెట్టుబడులు పెడితే నాలుగో స్థానం నుంచి మూడో స్థానానికి చేరుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఒకప్పుడు చైనా సహాయంతో రష్యా స్థానాన్ని అమెరికా లాగేసుకుందని.. అయితే ఇప్పుడు చైనా ను అమెరికా నమ్మదని.. అమెరికాను కూడా చైనా నమ్మదని ఆర్థిక విశ్లేషకులు అంటున్నారు.. పైగా చైనాలో తన పెట్టుబడులను వెనక్కి తీసుకోవడానికి అమెరికా ఇష్టపడదని.. చైనాలో నియంతృత్వ ప్రభుత్వం ఉండడంతో అమెరికా కంపెనీలు ప్రత్యామ్నాయంగా భారత్ వైపు చూస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. పైగా భారత దేశంలో 145 కోట్ల జనాభా ఉన్న నేపథ్యంలో అమెరికన్ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెడుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. మరో వైపు మెరికా భారతదేశంపై వాణిజ్య ఒత్తిడి పెడుతున్నప్పటికీ, దాని సొంత ఆర్థిక?సాంకేతిక క్షేత్రాలు నష్టపోతున్నాయి. ట్రంప్ విదేశాంగ విధానం విఫలమనే ఆరోపణలు ఎదుగుతున్నాయి. భారత్‌తో పోలిస్తే, ఇజ్రాయెల్, రష్యా, గూగుల్ వంటి శక్తులు భారత్‌తో భాగస్వామ్యాలు పెంచుతున్నాయి.భారత్‌పై అదనపు సుంకాలు విధించి, వ్యవసాయ ఎగుమతులను (ముఖ్యంగా బియ్యం) నిరోధించాలని అమెరికా ప్రయత్నిస్తోంది. ఈ చర్యలు అక్కడి రైతులను కూడా ఆగ్రహపరుస్తున్నాయి. పాకిస్తాన్‌తో సన్నిహితత్వం కలిగి ఉండటం వల్ల ట్రంప్ విదేశ విధానం ప్రశ్నార్థకమవుతోంది, దీనికి నోబెల్ బహుమతి వ్యామోహం కూడా కారణంగా చెబుతున్నారు.గూగుల్ 2029 నాటికి భారత్‌లో 70 మిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ నిర్మిస్తానని ప్రకటించింది. భారత్ డేటా సెంటర్ల ర్యాంకింగ్‌లో 14వ స్థానంలో ఉంది, అమెరికా, రష్యా, చైనా ముందున్నాయి. ఆసియా నిపుణులపై అమెరికా పరిమితులు వల్ల భారతీయులు కెనడా, ఆస్ట్రేలియా, యూకే వైపు మళ్లుతున్నారు. మైక్రోసాఫ్ట్ కూడా ఇలాంటి ప్రణాళికలు ప్రకటించింది, దీనివల్ల భారత్‌లో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి.ఇజ్రాయెల్ భారత్‌తో రక్షణ ఒప్పందం కుదుర్చుకుంది. దేశంలోనే ఆయుధాల తయారీకి ముందుకు వచ్చింది. స్థానిక సంస్థలతో కలిసి ఈ ప్రాజెక్టులు అమలు చేస్తారు, దీనివల్ల పాకిస్తాన్, టర్కీలకు షాక్ ఇచ్చారు. అమెరికా ఈ అభివృద్ధిని ఎలా తీసుకుంటుందనే ఆందోళన పెరిగింది. రష్యా కూడా ఆయుధ తయారీలో భారత్‌తో సహకారం పెంచుతోంది.అమెరికా పాకిస్తాన్‌తో క్రిటికల్ మినరల్స్ ఒప్పందం చేసుకుంది, గనుల నుంచి వనరులు త్వరగా వెలికితీయాలని ప్రణాళికిస్తోంది. భారత్‌పై టారిఫ్‌లు వేస్తున్నప్పుడు, పాకిస్తాన్‌లో పెట్టుబడులు పెంచడం వివాదాస్పదంగా మారింది.

# రెండో బిడ్డ ఉంటే ప్రభుత్వ ప్రోత్సాహకం

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ లో ఇకపై రెండో శిశువుకు జన్మనిస్తే ప్రోత్సాహకాలు ఇవ్వాలని చంద్రబాబు ప్రభుత్వం యోచిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో జనాభా తగ్గుతుండటంతో ఈ రకమైన నిర్ణయాన్ని త్వరలోనే చంద్రబాబు తీసుకుంటారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. దేశంలోనే కాదు.. ఏపీలోనూ అందులో దక్షిణాది రాష్ట్రాల్లో గత కొన్నిరోజులుగా జనాభా సంఖ్య తగ్గుతూ వస్తుంది. దీంతో ఏపీ ప్రభుత్వం రెండో బిడ్డను కంటే ప్రోత్సాహకాలు ఇచ్చే యోచనలో ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ లో వృద్ధుల జనాభా పెరగడంతో పాటు సంతానోత్పత్తి రేటు తగ్గుదల ఆందోళన కలిగిస్తుంది.ఇదే విషయాన్ని చంద్రబాబు పదే పదే అనేక బహిరంగ సభల్లో ప్రస్తావిస్తున్నారు. ప్రతి వారు ఇద్దరు లేదా ముగ్గురు సంతానాన్ని కలిగి ఉండాలని చెబుతూ వస్తున్నారు. అయితే పెరుగుతున్న ఖర్చులు, ఆర్థిక భారం దృష్ట్యా చాలా మంది సింగిల్ శిశువుకే పరిమితమవుతున్నారు. దీంతో పాటు సంతాన సాఫల్యత పెంచేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ సెంటర్లను కూడా ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంలో ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. జనాభా నియంత్రణ నుంచి జనాభా సుస్థిరత వైపు ప్రభుత్వ పాలసీని మార్చుకుని చంద్రబాబు ఆ దిశగా త్వరలోనే కీలక ప్రకటన చేయనున్నారని తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌లో జనాభా సంక్షోభం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు ఆందోళనకరంగా పడిపోవడంతో, భవిష్యత్తులో తలెత్తే తీవ్ర పరిణామాలను నివారించేందుకు ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఫ్రాన్స్, హంగేరీ వంటి దేశాల్లో అమలు చేస్తున్న తరహాలో 'రెండో బిడ్డను కనేవారికి' ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఓ అధికారి వెల్లడించారు. ఇటీవల అమరావతిలో జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో ఈ ఆందోళనకరమైన గణాంకాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ బయటపెట్టారు. జాతీయ సగటు 28.4 ఏళ్లతో పోలిస్తే, ఏపీలో సగటు వయసు 32.5 ఏళ్లుగా ఉందని, ఇది రాష్ట్రం వేగంగా వృద్ధాప్యం వైపు వెళ్తోందనడానికి సంకేతమని ఆయన వివరించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1.5కు పడిపోయిందని, ఇది సాధారణంగా ఉండాల్సిన 2.1 కంటే చాలా తక్కువని తెలిపారు.

# వ్యవసాయం అతిపెద్ద ఉత్పాదక రంగం



న్యూఢిల్లీ, : సృవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయరంగ నిపుణులు ఇదే అభిప్రాయ పడుతున్నారు. నిరుద్యోగులు గ్రామాలకు తరలాలని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిా సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని నిపునుల హెచ్చరికలు పట్టించుకోవడం లేదు. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి.

# అఘోరి రోజు ఆదాయం 30 వేలు..!



హైదరాబాద్: శవ్యాప్తంగా సంచలనం రేపిన 'అఘోరీ శ్రీనివాస్' ని అంత తేలికగా మర్చిపోగలమా?..మగవాడు అయినప్పటికీ లేడీ అఘోరీ గా మారి, మాయ మాటలు చెప్పి, అమాయకులను మోసం చేసి కోట్ల రూపాయిల సంపాదన అతి తక్కువ సమయం లోనే సంపాదించాడు. అంతే కాదు, ఇతను ఆడవాళ్లను లొంగదీసుకోవడం లో కూడా నేర్పరి. శ్రీ వర్షిణి అనే అందమైన అమ్మాయిని మాయ మాటలు చెప్పి తన వెంట తిరిగేలా చేసాడు. రెండు నెలల పాటు ఆ అమ్మాయి అతనితో కలిసి ప్రయాణం చేసింది. కుటుంబ సభ్యులు వర్షిణి కోసం వెతకాని ప్రదేశం అంటూ లేదు. అంతలా మాయ చేసి తన వెంట తీసుకొని వెళ్ళిపోయాడు. అయితే ఎట్టకేలకు అఘోరి శ్రీనివాస్ దుర్మార్గాలను గమనించిన పోలీసులు అతన్ని అదుపులో తీసుకున్నారు. అయితే రెండు నెలల పాటు అతనితో కలిసి తిరిగి శ్రీ వర్షిణి అనే అమ్మాయి, రీసెంట్ గా ఒక ఇంటర్వ్యూ ఇచ్చింది.

ఈ ఇంటర్వ్యూ లో ఆమె మాట్లాడిన మాటలు చూస్తే ఆశ్చర్యపోక తప్పదు. ఆమె మాట్లాడుతూ 'రెండు నెలల పాటు నేను అతనితోనే ఉన్నాను. దేవాలయాలకు బాగా తిప్పేవాడు, అక్కడ ప్రసాదాలు తీసుకోవడం, పడుకోవాలని అనుకుంటే ఎక్కడైనా పెట్రోల్ బంక్ వద్ద కారు ఆపేసి నిద్రపోవడం వంటివి చేసేవాడు. మంచి ఫేమ్ ఉన్న వ్యక్తి కాబట్టి, భక్తులు ఆయన కారు స్టిక్కరింగ్ ని చూసే వచ్చేవాళ్ళు. ఒక్కొక్కరు 500 , లేదా వెయ్యి రూపాయిలు ఇవ్వడం, కారు కి పెట్రోల్ ఫుల్ ట్యాంక్ చేయించడం, ఫుడ్ తినిపించడం, ఖరీదైన బట్టలు పెట్టడం వంటివి చేసేవారు.

అలా రోడ్డు మీద వెళ్తున్న సమయం లో అతనికి ఎవరో ఒకరు ఎంతో కొంత డబ్బులు ఇస్తూనే ఉండేవాళ్ళు. అలా రోజుకి అతను పాతిక నుండి 30 వేల రూపాయిలు సంపాదించేవాడు. పెట్రోల్ ఫ్రీనే, డబ్బు ఫ్రీనే, ఆహారం ఫ్రీనే, ఇంకేమి ఉంది చల్లగా ంఅ పెట్టుకొని పాడుకోవడమే అతను చేసే పని' అంటూ చెప్పుకొచ్చింది. ఇంత జరుగుతుంటే మీకు అతన్ని ఎప్పుడు ప్రశ్నించాలని అనిపించలేదా అని యాంకర్ అడిగిన ప్రశ్నకు, వర్షిణి సమాధానం చెప్తూ 'ఆశ్రమాన్ని నిర్మించాలని అనేవాడు. నేను అతన్ని అప్పట్లో గుడ్డిగా నమ్మేసాను, ఒక ట్రాన్స్ లోకి వెళ్ళిపోయాను. అతనే లోకం అంటూ తిరిగాను కదా, అందుకే అన్నీ నమ్మేదాన్ని' అంటూ చెప్పుకొచ్చింది.


# హాట్ టాపిక్ గా వైసీపీ నేతల ఆస్తులు



విజయవాడ, : గత పదేళ్ల కాలంలో ఎంపీల ఆస్తుల్లో జరిగిన మార్పులపై ఏడీఆర్ సంస్థ చేసిన తాజా అధ్యయనం దేశ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారి తీసింది. కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా 2014 నుంచి 2024 వరకు వరుసగా మూడు సార్లు గెలిచిన 102 మంది ఎంపీల ఆస్తుల వివరాలను ఈ సంస్థ విశ్లేషించింది. ఈ అధ్యయనంలో అత్యంత వేగంగా ఆస్తులు పెరిగిన ఎంపీల జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు కీలక స్థానాల్లో నిలవడం విశేషంగా మారింది. టాప్ మూడు ఎంపీల్లో ఇద్దరు ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారే కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అంతేకాదు, ఆ ఇద్దరూ ఒకే రాజకీయ పార్టీ అయిన వైసీపీకి చెందిన వారు కావడం మరింత ఆసక్తికర అంశం. రాజంపేట లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మిథున్ రెడ్డి ఆస్తులు పదేళ్లలో ఏకంగా 550 శాతం పెరిగినట్లు ఏడీఆర్ వెల్లడించింది. 2014లో ఆయన ఆస్తులు సుమారు రూ.22 కోట్లుగా ఉండగా, 2019 నాటికి రూ.66 కోట్లకు చేరాయి. 2024లో ఇవి రూ.146 కోట్లకు పెరిగినట్లు అఫిడవిట్‌లో నమోదైంది. ఈ వేగవంతమైన పెరుగుదలతో దేశవ్యాప్తంగా అత్యధికంగా ఆస్తులు పెరిగిన ఎంపీల్లో ఆయన మూడో స్థానంలో నిలిచారు. ఇక కడప లోక్‌సభ నియోజకవర్గం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆస్తులు కూడా గణనీయంగా పెరిగాయి. 2014లో ఆయన ప్రకటించిన ఆస్తుల విలువ రూ.7 కోట్లుగా ఉండగా, 2019 నాటికి రూ.18 కోట్లకు చేరింది. 2024 ఎన్నికల సమయంలో ఇవి రూ.40 కోట్లుగా నమోదయ్యాయి. ఆస్తుల పెరుగుదల పరంగా చూస్తే ఆయన దేశంలో 15వ స్థానంలో నిలిచినట్లు ఏడీఆర్ నివేదిక పేర్కొంది. ఈ ఇద్దరిని మించి టాప్ స్థానంలో నిలిచిన ఎంపీ జార్ఖండ్‌కు చెందిన విజయ్ కుమార్ హన్సదక్ అని అధ్యయనం స్పష్టం చేసింది. జార్ఖండ్ ముక్తి మోర్చా పార్టీకి చెందిన ఈ నేత రాజ్ మహల్ లోక్‌సభ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2014లో ఆయన ఆస్తులు కేవలం రూ.68.63 లక్షలుగా ఉండగా, 2024 నాటికి రూ.6 కోట్లకు పెరిగాయి. ఇది దాదాపు 804 శాతం పెరుగుదలగా ఏడీఆర్ లెక్కించింది. తెలంగాణకు చెందిన హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆస్తులు కూడా పదేళ్లలో 488 శాతం పెరిగినట్లు నివేదిక వెల్లడించింది. ఈ జాబితాలో ఆయన 24వ స్థానంలో నిలిచారు. ఇక ఏపీ నుంచి టీడీపీ తరఫున గెలిచిన ఏకైక ఎంపీ, ప్రస్తుత కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆస్తులు 177 శాతం పెరిగాయి. పెరుగుదల పరంగా ఆయన 28వ స్థానంలో ఉన్నారు.

ఇదిలా ఉండగా, ఆస్తులు తగ్గిన అరుదైన ఉదంతంగా కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్ పేరు వినిపిస్తోంది. గుజరాత్‌లోని నవ్‌సారి నుంచి హ్యాట్రిక్ విజయాలు సాధించిన ఆయన ఆస్తులు పదేళ్లలో 47 శాతం తగ్గినట్లు తేలింది. 2014లో రూ.74.47 కోట్లుగా ఉన్న ఆయన ఆస్తులు 2024 నాటికి రూ.39.49 కోట్లకు తగ్గాయి. మొత్తంగా దేశవ్యాప్తంగా ఎంపీల ఆస్తుల సగటు పెరుగుదల 110 శాతంగా ఉందని ఏడీఆర్ నివేదిక వెల్లడించింది. టాప్ 10లో ఐదుగురు బీజేపీ ఎంపీలు ఉండగా, వైసీపీ రెండో స్థానంలో నిలవడం గమనార్హంగా మారింది.

# ఆటబొమ్మలతో అందమైన ఇల్లు



చిన్న పిల్లలు ఆడుకునేందుకు అవసరం ఉన్నా లేకపోయినా రకరకాల బొమ్మలు కొనేస్తుంటాం. కొన్ని రోజులకే అవి విరిగిపోవడమో, పాడైపో వడమో జరుగుతుంది. కొంత కాలం తరువాత ఏ ఉపయోగం లేనివా టిని చెత్తబుట్టలో పడేస్తాం. అయితే కేరళకి చెందిన ఓ ఇంటివారు అలా చేయలేదు. పిల్లలు ఆడిపారేసిన రకరకాల ఆటబొమ్మలతో అందమైన ఇంటిని కట్టుకున్నారు. వృత్తాకారంలో ఎటు వెళ్లినా ఇంట్లోకి వెళ్లేలా గుమ్మాలు పెట్టుకున్నారు. వారి వ్యక్తిగత గోప్యతకి భంగం కలగకుండా మంచి పడక గది నిర్మించుకున్నారు. తమ సృజనాత్మకతని పదిమందికి తెలియజేయాలని, ఇంటిని చూసేందుకు సందర్శకులకి కూడా అనుమతి ఇచ్చారు. దీంతో ఆ ఇంటి గురించి అందరికీ తెలిసింది. పిల్లలైతే తాము ఆడుకున్న వస్తువులతో కట్టిన ఆ ఇంటిని చూసి అక్కడే ఉండిపోతున్నారంట. కేరళ వడకరలో ఈ ఇంటి నిర్మాణం ఉంది. పెద్ద పెద్ద చెట్ల మధ్య కట్టిన ఈ బొమ్మల ఇంటిని 'వాల్ మేకర్స్' అనే సంస్థ ఫౌండర్ అయిన విను డానియల్, ఆయన బృందం నిర్మించింది. మొత్తం 6200 విరిగిపోయిన ఆటబొమ్మలను ఇంటి నిర్మాణం కోసం ఉపయోగించారు. వృత్తాకారంలో ఉన్న ఈ ఇంటి మధ్యలోకి, మూడు ద్వారాల గుండా వెళ్లేలా కట్టారు.

గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా ఉన్న పెద్ద వరండా ఇంటి అందాన్ని రెట్టింపు చేసినట్లు ఉంటుంది. ఇంటి మధ్యలో గాజు పైకప్పుతో నిర్మించిన అంతర్గత ప్రాంగణం వల్ల సూర్యకాంతి సహజంగా లభిస్తుంది. కుటుంబ సభ్యులు, సందర్శకులు ఎవరికీ ఇబ్బంది లేకుండా దేనికదే ప్రత్యేకమైన గదులు నిర్మించారు. మంగుళూరు పెంకుల మధ్య విరిగిపోయిన బొమ్మలని అందంగా, నైపుణ్యంగా అమర్చిన తీరు చూస్తే ఔరా అనకుండా ఉండలేం. అంత అందంగా, నైపుణ్యంగా వాటిని పెట్టిన విధానం పిల్లలకే కాదు, పెద్దలకి కూడా ఆశ్చర్యం కలిగిస్తుంది. విదేశీ నిర్మాణశైలి కూడా ఈ ఇంట్లో కనిపిస్తుంది. జపాన్ శైలిలో షోజి తెరలను ఉపయోగించారు. దీనివల్ల ఇల్లు చాలా చల్లగా ఉంటుంది. లైబ్రరీ, వంటగదిని చూసి, యజమానుల అభిరుచి గురించి అందరూ మాట్లాడుకుంటారు. 'టారు స్టోరీ రెసిడెన్స్'గా చలామణి అవుతున్న ఈ ఇంటి నిర్మాణంలో వాడిన ప్రతి బొమ్మ అక్కడికి వచ్చిన వారికి ఒక్కో కథ చెబుతుంటాయి.

# ఒక్క అడుగుతో పెద్ద మార్పు!



'పక్షులు మానవునికి జీవన గమనం నేర్పుతాయి. వాటిని కాపాడటం మన కర్తవ్యం' అంటారు భారతదేశ పక్షి శాస్త్ర పితామహుడు సలీం అలీ. జీవ పరిణామ క్రమంలో ఉద్భవించిన అద్భుత జంతుజాలమే పక్షులు. ఈ సృష్టిలో పక్షులది ఒక ప్రత్యేకమైన స్థానం. ప్రకృతికి అందాన్ని, మానవాళికి జీవవైవిధ్యంతో పాటు ఆనందాన్ని అందిస్తాయి. 'భూమిపై జీవితం యొక్క గొప్ప ఆనందాలలో పక్షుల గానం ఒకటి' అంటారు ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు రాబర్ట్ లిండ్. వీటి జీవన విధానం మనిషికి సహనాన్ని, శ్రమను, స్వేచ్ఛను నేర్పుతాయి. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలకమైన పాత్ర పోషిస్తాయి. పక్షులు–పర్యావరణం మధ్య ఉన్న అవినాభావ సంబంధం మానవాళి మనుగడకు అత్యంత ముఖ్యమైనది. వ్యవసాయంలో కీలకమైన పాత్ర వహిస్తాయి. పంటలకు హానిచేసే, కీటకాలను, పురుగులను తినడం ద్వారా తెగుళ్లు రాకుండా పరోక్షంగా పంటలను రక్షిస్తాయి. పువ్వుల్లోని పుప్పొడిని ఒకచోటు నుండి మరోచోటుకు తీసుకువెళ్లి పునరుత్పత్తికి సహాయపడతాయి. విత్తనాలను వ్యాప్తి చేయడంలో సహాయపడటం ద్వారా అడవుల పెరుగుదలకు సహకరిస్తాయి. చనిపోయిన జంతువులను తినే రాబందు వంటి పక్షులైతే పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడంలోనూ సహాయపడతాయి. అందుకే–'పక్షులు వ్యవసాయానికి, పర్యావరణానికి సహజ మిత్రులు' అంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే, పక్షులు మానవాళికి అవసరమైన ఆహార గొలుసులో ముఖ్యమైన భాగంగా ఉంటూ పర్యావరణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ ప్రాముఖ్యతను వివరిస్తూ 'ప్రతిదీ మరొకదానితో ముడిపడి ఉంది' అంటారు జాన్ ముయిర్. పర్యావరణంలోని ఈ సంక్లిష్టమైన సంబంధాలలో పక్షులు ఒక ముఖ్యమైన బంధం. పక్షులు, మూగజీవాలు కళ్ల ముందే చనిపోతున్నా పెద్దగా పట్టించుకోరు చాలామంది. కానీ, ఓ పక్షి ప్రాణాలు కాపాడేందుకు స్వయంగా జడ్జి, కలెక్టర్ రంగంలోకి దిగారు. కన్నూరు జిల్లా, ఉల్లిక్కల్ పంచాయతీ పరిధిలోని మూసేసిన ఓ టెక్స్‌టైల్ షాపు గ్లాస్ ప్యానెల్‌లో ఓ పక్షి చిక్కుకుంది. ఆ ప్యానెల్‌లో నుంచి బయట పడేందుకు శతవిధాలా ప్రయత్నిస్తుంది. కానీ సాధ్యం కాలేదు. పక్కనున్న షాపులవాళ్లు చూసినా కాపాడలేని పరిస్థితి. బిజినెస్ పార్ట్‌నర్స్ మధ్య ఏర్పడిన వివాదం కారణంగా ఆ షాపును కొన్ని నెలల క్రితం కోర్టు సీజ్ చేసింది. షాపు తెరవాలంటే, కోర్టు అనుమతి తీసుకోవాల్సిందే. ఇందుకోసం జిల్లా కలెక్టర్, ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు కూడా రంగంలోకి దిగారు. దీనిపై స్పందించిన జడ్జి%ౌ% నేరుగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. షాపును తెరిపించి, మూడు రోజులపాటు గ్లాస్ ప్యానెల్‌లో చిక్కుకున్న పక్షిని ప్రాణాలతో కాపాడారు. ఆ పక్షి%ౌ% స్వేచ్ఛగా గాల్లోకి ఎగిరిపోయింది. అయితే, పక్షుల మనుగడ నేడు ప్రమాదంలో పడింది. ఈ ఒక్క పక్షినైతే రక్షించగలిగారు. కానీ, పట్టణీకరణ, అడవుల నిర్మూలన, కాలుష్యం, వ్యవసాయంలో రసాయనాల వినియోగం వల్ల పక్షుల ఆవాసాలు తగ్గిపోతున్నాయి. ఆహారం లభించక, విషపూరితమైన వాతావరణంలో జీవించలేక అనేక పక్షి జాతులు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడింది.

# అడకత్తెరలో పోక చెక్కలో అమెరికా!

న్యూఢిల్లీ: ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేస్తోందని ఆరోపిస్తూ డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై యుద్ధం ప్రకటించాడు. కానీ ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్‌ను కూలదోయడం అమెరికా దీర్ఘకాలిక లక్ష్యం. వివిధ జాతి, మత వర్గాలను రెచ్చగొట్టి, అంతర్గత అస్థిరత సృష్టించాలని వాషింగ్టన్ ఎత్తులు వేసింది. కానీ, ఆ ప్రణాళికలు వికటించి, అమెరికా తాను సృష్టించిన సంక్షోభంలో తానే చిక్కుకుపోయింది. ఇప్పుడు ముందుకు సాగలేక.. వెనక్కి రాకపోలేక నానా తంటాలు పడుతోంది. ఇరాన్ జనాభాలో సుమారు 10 శాతం ఉండే కుర్దులు, ఇస్లామిక్ పాలనకు వ్యతిరేకంగా దశాబ్దాలుగా పోరాడుతున్నారు. సిరియాలో ఐఎస్‌ఐఎస్‌ను ఎదుర్కొనేందుకు అమెరికా సైన్యమే వీరికి శిక్షణ ఇచ్చింది. ఆ అనుభవంతో కుర్దిష్ పెష్మెర్గా (మృత్యుదళం) ఇరాన్ సరిహద్దులు దాటి భూతల యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉంది. తుర్కియే, ఇరాన్ మధ్య నలిగిపోయిన కుర్దులు, ఈ దాడుల్లో పాల్గొంటే తమకు భారీ ప్రతిఫలం దక్కుతుందని ఆశించింది. కుర్దిష్ గ్రూపులు ఇరాన్‌పై పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇరాక్‌లో ఉన్న కుర్దిష్ దళాలు ఇరాన్‌లోకి చొరబడేందుకు ఆయుధ విభాగాలను సిద్ధం చేస్తున్నాయి. పాకిస్తాన్‌పై దీర్ఘకాలిక పోరాటం చేస్తున్న బలూచ్‌లను కూడా అమెరికా వాడుకోవాలని చూస్తోంది. గతంలో 'సీపెక్' ప్రాజెక్టును వ్యతిరేకించి, చైనా ఇంజినీర్లపై దాడులు చేసిన బలూచ్‌లు, అమెరికా మద్దతును ఆశిస్తున్నారు. కానీ, బలూచ్‌లకు హామీ ఇస్తే పాకిస్తాన్‌ను దూరం చేసుకోవాల్సి వస్తుంది. ఇజ్రాయెల్‌కు మాత్రం ఈ సమస్య లేదు, అయితే భూతల యుద్ధం ప్రారంభమైతే మొత్తం ప్రాంతం గందరగోళానికి గురయ్యే ప్రమాదం ఉంది. ఇరాన్ విషయంలో అమెరికా ప్రాథమికంగా భావించిన దానికి విరుద్ధంగా పరిస్థితులు మారాయి.. సుప్రీంలీడర్ మరణంతో ఇరాన్ విచ్ఛిన్నమవుతుందని, అసంతృప్తితో ఉన్న ప్రజలు వీధుల్లోకి వస్తారని, కుర్దులు, బలూచ్‌లు తిరగబడితే సులభంగా గెలుస్తామని అమెరికా అంచనా వేసింది. కానీ ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. యుద్ధం కారణంగా ప్రజల్లో ఐక్యత పెరిగింది. అంచనాలు తలకిందులు కావడంతో అమెరికా ఇప్పుడు తక్కువ నష్టంతో బయటపడలేని సంకట స్థితిలో ఉంది. యుద్ధానికి ముందు ప్రజాదరణ కోల్పోయిన ఇరాన్ ప్రభుత్వం యుద్ధం మొదలైన తర్వాత జాతీయ భావోద్వేగాన్ని రెచ్చగొట్టి ప్రజల మద్దతును సంపాదించుకుంది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్(ఐఆర్‌జీసీ) స్థానిక మత కేంద్రాల నుంచి సైనికులను చేర్చుకుంటూ, భూభాగంపై గట్టి పట్టును కొనసాగిస్తోంది. అమెరికా నిఘా నివేదిక కూడా ఇరాన్ ప్రభుత్వం కూలిపోయే పరిస్థితి లేదని నిర్ధారించింది. అమెరికా ఇరాన్‌లో చేస్తున్న పొరపాటు, నాడు అఫ్గానిస్తాన్‌లోనూ చేసింది. అఫ్గాన్‌లో హజారాలను శిక్షణ ఇచ్చి తాలిబన్‌లకు వ్యతిరేకంగా ఉసిగొల్పింది.

వాళ్లు 20 ఏళ్లు పరస్పరం దాడులు చేసుకున్నారు. చివరికి అమెరికా వెనుదిరిగి, తాలిబన్‌లతోనే ఒప్పందం చేసుకుంది. ఇప్పుడు ఇరాన్‌లో అమెరికా పరిస్థితి ఇలాగే కనిపిస్తోంది. అమెరికా, ఇజ్రాయెల్ తమ సొంత సైన్యాలను పంపించాలనుకున్నా, నిపుణులు దీనిని వ్యూహాత్మకంగా తప్పుడు ఎత్తుగడగా భావిస్తున్నారు. ఇరాన్ సంక్లిష్ట పర్వత, ఎడారి భౌగోళిక పరిస్థితులు, స్థానిక జనాభా మద్దతు లేకపోవడం, ఐఆర్‌జీసీ బలమైన నెట్‌వర్క్ కలిగి ఉండడం, హార్ముజ్ జలసంధి మూసివేత ముప్పు అమెరికాను భయపెడుతున్నాయి. మొత్తంగా ఇప్పుడు అమెరికా ముందుకూ కదల్లేక, వెనక్కి వెళ్లలేని పరిస్థితిలో ఉంది. ఇరాన్‌పై దాడులు కొనసాగిస్తే, ప్రాంతీయ యుద్ధం తప్పదు. వెనుదిరిగితే, అంతర్జాతీయ ప్రతిష్ట దెబ్బతింటుంది. ఇప్పటికే ఆయిల్ ధరలు పెరిగి, అమెరికా స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. ఇజ్రాయెల్‌తో వ్యూహాత్మక భేదాలు తలెత్తుతున్నాయి. తప్పుడు అంచనాలపై నిర్మించిన వ్యూహం ఇలా కుప్పకూలింది.

# బర్డ్ ఫ్లూ పై ఆందోళన వద్దు.!




రాయచోటి,: బర్డ్ ఫ్లూ పై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం అన్నమయ్య జిల్లాలోని పుంగనూరు ,మదనపల్లె జిల్లాలోని బర్డ్ ఫ్లూ సోకిన పలు కోళ్ల ఫారాలను పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు .కోళ్ల ఫారం యజమానులతో జిల్లా కలెక్టర్ వారి కష్టాలను బర్డ్ ఫ్లూ పై తీసుకుంటున్న చర్యలను ఈ బర్డ్ ఫ్లూ భవిష్యత్తులో రాకుండా పూర్తిస్థాయిలో నివారించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో విపులంగా చర్చించారు .అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూబర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తా మనీ హామీ ఇచ్చారు.అంతేకాకుండా మదనపల్లెలో బర్డ్ ఫ్లూ పై కంట్రోల్ రూమ్ ఏర్పాటు. చేశామని చెప్పారు.కోళ్ల నుండి మనుషులకు బర్డ్ ఫ్లూ సోకే అవకాశాలు దాదాపు శూన్య మనీ వివరించారు100 డిగ్రీలకు పైగా వేడి చేసిన మాంసంలో బర్డ్ ఫ్లూ వైరస్ ఉండదనితెలిపారు.అన్నమయ్య జిల్లాలోని పుంగనూరు నియోజ కవర్గంలోని సదుం మండలంలోని రెండు కోళ్ల ఫారాలలో గుర్తించిన బర్డ్ ఫ్లూ పై ప్రజలు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదుం మండలంలోని పుత్తవారిపల్లె, అమ్మగారి పల్లె గ్రామాలలోని రెండు కోళ్ల ఫారాలలో కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకిన నేపథ్యంలో కోళ్లను ఖననం చేయడానికి జిల్లా కలెక్టర్ పశు సంవర్ధక శాఖకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.సదుం మండలంలో గుర్తించిన బర్డ్ ఫ్లూ పై చర్యలు తీసుకునేందుకు పశుసంవర్ధక శాఖకు తగిన ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల సమన్వయంతో.సదుం మండలం నుండి ఇతర ప్రాంతాలకు కోళ్ల సరఫరా జరగకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు బర్డ్ ఫ్లూ పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. బర్డ్ ఫ్లూ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సదుం మండలం మినహా మిగతా ఏ మండలాలలో అసాధారణ కోళ్ళ మరణాలు సంభవించలేదని పేర్కొన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి కార్యాలయానికి ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ మాట్లాడుతూ.అన్నమయ్య జిల్లా సదుం మండలం పుత్తవారిపల్లె, అమ్మగారి పల్లె, కంభం వారి పల్లె, గ్రామాలకు చెందిన ముగ్గురు రైతుల కోళ్ల ఫారాలలో అనూహ్యమైన సంఖ్యలో కోళ్ల మరణాలు సంభవించగా అప్రమత్తమైన పశుసంవర్ధక శాఖ మొదటి రెండు కోళ్ల ఫారాల నుండి చనిపోయిన కోళ్ల శాంపుల్స్ ను మధ్యప్రదేశ్ భోపాల్ లోని హై సెక్యూరిటీ ల్యాబ్ కు పంపగా చనిపోయిన కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకినట్లుగా నిర్ధారణ అయిందని పేర్కొన్నారు.

# టూ టైర్ సిటీస్ లో రియల్

హైదరాబాద్, : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన టైర్-2 నగరాల్లో రియల్ ఎస్టేట్ రంగం అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వరంగల్, కరీంనగర్, తిరుపతి వంటి నగరాల్లో ఓపెన్ ప్లాట్ల వ్యాపారం గత ఏడాదితో పోలిస్తే ఏకంగా 15 శాతం వృద్ధిని నమోదు చేసింది. హైదరాబాద్ వంటి మెట్రో నగరాల్లో ధరలు సామాన్యులకు అందుబాటులో లేకపోవడం, ఐటీ , పారిశ్రామిక రంగాలు ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తుండటంతో పెట్టుబడిదారులు ఇప్పుడు ఈ ప్రాంతాల వైపు మొగ్గు చూపుతున్నారు.ముఖ్యంగా మధ్యతరగతి వర్గాల వారు భవిష్యత్తు అవసరాల కోసం ఈ నగరాల శివార్లలో ప్లాట్లు కొనడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరంగా ఎదుగుతున్న వరంగల్‌లో రియల్ ఎస్టేట్ బూమ్ కనిపిస్తోంది. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ,వరంగల్ ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణ వార్తలు ఇక్కడి భూముల ధరలకు రెక్కలు తెచ్చాయి. కరీంనగర్‌లో ఐటీ టవర్లు, పర్యాటక రంగ అభివృద్ధి వల్ల పట్టణ సరిహద్దులు వేగంగా విస్తరిస్తున్నాయి. గతంలో కేవలం వ్యవసాయ భూములుగా ఉన్న ప్రాంతాలు నేడు డీటీసీపీ అనుమతి పొందిన లేఅవుట్లుగా మారుతున్నాయి. ఇక్కడ గత ఏడాదితో పోలిస్తే ప్లాట్ల అమ్మకాల్లో సుమారు 14 నుంచి 16 శాతం వరకు ధరల పెరుగుదల కనిపించడం గమనార్హం. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో కూడా ఇదే విధమైన ట్రెండ్ కొనసాగుతోంది. ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రం కావడంతో పాటు, అక్కడ ఏర్పాటవుతున్న కొత్త టౌన్‌షిప్‌లు ,పారిశ్రామిక కారిడార్లు రియల్ ఎస్టేట్ వృద్ధికి ప్రధాన కారణమయ్యాయి. తిరుపతి-మదనపల్లి , తిరుపతి-చెన్నై హైవేల వెంట వెలుస్తున్న ఓపెన్ ప్లాట్ వెంచర్లకు డిమాండ్ భారీగా పెరిగింది.ఈ నగరాల్లో 15 శాతం వృద్ధి నమోదు కావడానికి మెరుగైన కనెక్టివిటీ ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. కొత్తగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్లు, అండర్ పాస్లు ,మెరుగైన డ్రైనేజీ వ్యవస్థలు పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని పెంచాయి. అపార్ట్‌మెంట్ల కంటే ఓపెన్ ప్లాట్లపై పెట్టుబడి పెడితే తక్కువ కాలంలోనే ఎక్కువ లాభం వస్తుందని భావించడం కూడా ఈ రంగం పుంజుకోవడానికి కారణం.

# కొత్తజిల్లాల ఆశలపై నీళ్లు..?

వరంగల్,: తెలంగాణలో జిల్లాల పునర్విభజన, ప్రస్తుత జిల్లాల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కీలక వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోబోతోందనే ఉత్కంఠకు సీఎం తెరదించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న ఏ ఒక్క జిల్లాను కూడా రద్దు చేసే ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా భూపాలపల్లి జిల్లా రద్దు అవుతుందనే ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యక్తిగత ఇష్టాయిష్టాలు, సెంటిమెంట్లు, ఆయన లక్కీ నంబర్ ఆధారంగానే జిల్లాల విభజన చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ విమర్శిస్తూ వస్తోంది. పరిపాలనా సౌలభ్యం కంటే రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా జిల్లాల ఏర్పాటు జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అయినప్పటికీ, ప్రజలకు ఇబ్బంది కలిగిం చేలాఉన్న జిల్లాలనుతొలగించడం కంటే,ఉన్నవాటిని పటిష్టం చేయడ మే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్న సీఎం, అక్కడి బహిరంగ సభలో జిల్లా ఉనికిపై భరోసా ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎంతో గొప్ప చరిత్ర ఉందని, భూపాలపల్లి ఒక చిన్న కుగ్రామంగా ఉన్న దశ నుంచి నేడు మున్సిపాలిటీగా, జిల్లా కేంద్రంగా ఎదగడం వెనుక ఎందరో కృషి ఉందని రేవంత్ రెడ్డి కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారా వు భూపాలపల్లిని మండల కేంద్రంగా మార్చడం ద్వారానే ఈ ప్రాంత అభివృద్ధికి బీజం పడిందని ఆయన గుర్తు చేశారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తికి పునాది ఇక్కడే పడిందని, ఈ ప్రాంత అభివృద్ధిలో సింగరేణి కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని ఆయన ప్రశంసించారు.జిల్లాల పునర్విభజన లేదా మార్పులపై భవిష్యత్తులో ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి వస్తే, అది ఏకపక్షంగా ఉండదని సీఎం తేల్చిచెప్పారు. ప్రజల అభిప్రాయాలను సేకరించిన తర్వాత, అసెంబ్లీలో సమగ్రంగా చర్చించి, ప్రతిపక్షాల సూచనలు తీసుకున్న తర్వాతే ముందుకెళ్తామని ప్రకటించారు. రహస్య నిర్ణయాలు లేదా రాజకీయ కుట్రలకు తమ ప్రభుత్వంలో తావులేదని ఆయన కుండబద్ద లు కొట్టారు.ప్రభుత్వంపై బురదజల్లేందుకు కొంతమంది కావాలనే జిల్లాల రద్దుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం ఇలాంటి విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మెడికల్ బోర్డు విషయంలో కొందరు చేస్తున్న చిల్లర రాజకీయాలను తిప్పికొడతామని, కార్మికుల వల్లే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని ఆయన కృతజ్ఞత చాటుకున్నారు. అసత్య ప్రచారాలు చేసే వారిని మోకాళ్లపై కూర్చోబెడతామని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# యాప్‌లపై టెక్ నిపుణులేమంటున్నారంటే..?!



దేశ భద్రత పేరుతో పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు కేంద్ర ప్రభుత్వం భంగం కలిగిస్తోందా?! ఎందుకంటే పార్లమెంటు సమావేశాల సందర్భంగా మోడీ సర్కార్ సంచార్ సాథీ యాప్‌ను ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించింది. అయితే ప్రతిపక్షాల నిరసనలతో ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్టు ప్రకటించింది. ఇదే కాదు.. నవంబర్ 24 కేంద్రం డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డిపిడిపి) చట్టం 2023లో నోటిఫై చేసిన నిబంధనలు పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఉన్నాయని జర్నలిస్టు సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో కేంద్రం అమలు చేయాలనుకున్న ఈ విధానాలు పూర్తిగా సమాచారానికి సంబంధించినవే కావడం గమనార్హం. కేంద్రం తేవాలని ప్రయత్నించిన సంచార్ సాథీ యాప్ ద్వారా పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు ముప్పు వాటిల్లుతుందనేది బహిరంగ సత్యం. అయితే దీనిపై కేంద్రం చెబుతున్న మాటలు మరోలా ఉన్నాయి. పొరపాటున పోగొట్టుకున్న లేదా దొంగిలించిన స్మార్ట్‌ఫోన్‌లను బ్లాక్ చేయడానికి, వాటిని ట్రాక్ చేయడానికి ఈ సంచార్ సాథీ యాప్ ఉపయోగపడుతుందని.. అందుకే ఈ యాప్‌ని తేవడానికి ప్రయత్నించినట్లు కేంద్రం చెప్పింది. అయితే అసలు ఈ యాప్‌పై టెక్ నిపుణులు ఏమంటున్నారంటే.. ప్రస్తుత కాలంలో స్మార్ట్‌ఫోన్లు ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైపోయాయి. ఇవి వ్యక్తిగత విషయాలను చాలా గోప్యంగా ఉంచుతాయి. అందుకే..స్నేహితులకు, కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు చెప్పుకోలేని సమాచారాన్ని కూడా ఇవి భద్రంగా ఉంచుతాయి. అసలు చాలామంది వినియోగదారులకు తమ ఫోన్లలో ఇలాంటి యాప్ ఒకటి ఉందని వారికి తెలియకపోవచ్చు. కొద్దిమంది మాత్రమే ఫోన్లలో ఈ యాప్ గురించి శోధించి.. తొలగించడానికి ప్రయత్నిస్తారు. ఈ యాప్ వల్ల జరిగే ప్రయోజనం కంటే.. వినియోగదారులకు నష్టమే ఎక్కువ జరుగుతుంది. ఈ యాప్ ద్వారా వ్యక్తిగత డేటాను సులభంగా పొందవచ్చు. కాల్ లాగ్‌లు, పరిచయాలు, మీరు ఎక్కడున్నది? మీ చరిత్ర, మీరు మాత్రమే గోప్యంగా ఉంచుకునే సమాచారాన్ని కూడా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీరు పంపే సందేశాల్ని ఈ యాప్ ద్వారా సేకరించ వచ్చు. అలాగే ఈ యాప్ వినియోగదారుల హక్కుల్ని కూడా దెబ్బతీ స్తుంది. ఇది ఫోన్ పనితీరుపై కూడా ప్రభావితం చేస్తుంది. అందుకే స్మార్ట్‌ఫోన్లను రక్షించడానికని చేసే ప్రయత్నం.. మెరుగైన పద్ధతుల్లో ఉండాలి. ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ వ్యవస్థను బలోపేతం చేయవచ్చు. తప్పనిసరి అని భావిస్తే.. యాప్‌కు కోడ్ తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు.


# 'నెస్లే' ఉత్పత్తులు వెనక్కి

### శిశు పౌష్టికాహార ప్రోడక్ట్స్‌లో హానికర పదార్థాలు ఉండొచ్చన్న అనుమానంతోనే..

### తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించిన కంపెనీ

జెనీవా : ప్రముఖ ఆహార-పానీయాల సంస్థ నెస్లే కీలక నిర్ణయం తీసుకుంది. తమ కంపెనీకి చెందిన కొన్ని శిశుపౌష్టికాహార ఉత్పత్తుల్లో హానికర పదార్థాలు ఉండొచ్చని గుర్తించిన నేపథ్యంలో వాటిని ప్రపంచ మార్కెట్ నుంచి వెనక్కి తీసుకుంది. మొత్తం 37 దేశాల నుంచి వీటిని వెనక్కి రప్పిస్తున్నది. అయితే ఈ జాబితాలో భారత్ పేరు లేదు. ఈ మేరకు నెస్లే ఒక ప్రకటన చేసింది. ఈ ప్రకటన ప్రకారం.. ఎస్ఎంఏ ఇన్ఫాంట్ ఫార్ములా, ఫాలో-ఆన్ ఫార్ములాలోని కొన్ని బ్యాచ్‌లు శిశువులకు సురక్షితం కావు. ఈ ఉత్పత్తుల్లో సెర్యూలైడ్ అనే హానికరమైన టాక్సిన్ ఉండే అవకాశమున్నదని గుర్తించడంతో ఈ రీకాల్‌ను ప్రారంభించామని వివరించింది. ఈ సమాచారాన్ని నెస్లే తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది.సెర్యూలైడ్‌కు గురైతే వికారం, వాంతులు వంటి ఆరోగ్య సమస్యలు కలగవచ్చని కొన్ని నివేదికలు చెప్తున్నాయి. అయితే ఇప్పటి వరకు ఈ ఉత్పత్తులు వాడిన వినియోగదారుల్లో ఎలాంటి ప్రతికూల ప్రభావాలూ నమోదు కాలేదని నెస్లే స్పష్టం చేసింది. ఇది కేవలం ముందస్తు జాగ్రత్త చర్యగా తీసుకున్న నిర్ణయమని వివరించింది. కాగా నెస్లే తాజా రీకాల్‌తో దాదాపు 10 ఫ్యాక్టరీల్లో తయారైన 800కు పైగా ఉత్పత్తులను ప్రభావితం చేస్తోంది.

# తిరిగి రష్యా చమురు కొనుగోలు చేయనున్న రిలయన్స్...



ప్రపంచంలోనే అతిపెద్ద చమురు శుద్ధి కాంప్లెక్స్‌ను నిర్వహిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ మళ్లీ రష్యా చమురు కొనుగోళ్లను ప్రారంభిం చ నుంది. కంపెనీకి చెందిన జామ్‌నగర్‌లోని కాంప్లెక్స్ తిరిగి ఫిబ్రవరి నుంచి రోజుకు 1,50,000 బ్యారెళ్ల రష్యా చమురును కొనుగోలు చేయనుందని కంపెనీ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. గతే డాది అక్టోబర్‌లో రష్యాలోని అతిపెద్ద చమురు కంపెనీలైన రోస్ నెఫ్ట్, లుకాయిల్‌పై అమెరికా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిం దే. దీంతో రిలయన్స్ ఈ కంపెనీలతో ఉన్న దీర్ఘకాలిక ఒప్పందా ల కింద కొనుగోలు చేయడం కష్టంగా మారింది. రిలయన్స్ ఎగుమతులు, చెల్లింపులు, గ్లోబల్ వ్యాపారంలో సమస్యలను ఎదుర్కోవలసి వచ్చింది. దీంతో డిసెంబర్ తర్వాత రిలయన్స్ రష్యా చమురు కొనుగోలు చేయడం నిలిపేసింది. తాజాగా రిలయన్స్ అమెరికా ఆంక్షల కింద లేని రష్యా కంపెనీల నుంచి ముడిచమురు కొనుగోలు చేయనున్నట్టు చెబుతోంది. అయితే, దీనిపై కంపెనీ అధికారికంగా వివరాలను వెల్లడించాల్సి ఉంది. గతేడాది అక్టోబర్‌లో రష్యాలోని అతిపెద్ద చమురు కంపెనీలైన రోస్‌నెఫ్ట్, లుకాయిల్‌పై అమెరికా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దీంతో రిలయన్స్ ఈ కంపెనీలతో ఉన్న దీర్ఘకాలిక ఒప్పందాల కింద కొనుగోలు చేయడం కష్టంగా మారింది.

# విమాన తయారీలోకి అదానీ గ్రూప్!




బ్రెజిల్ విమాన తయారీ సంస్థ ఎంబ్రాయర్, మనదేశంలో విమానాల రూపకల్పనకు సన్నాహాలు చేస్తోంది. ఇందుకవసరమైన తుది అసెంబ్లీ లైన్ ఏర్పాటు చేయడం కోసం, అదానీ గ్రూప్‌తో ఎంబ్రాయర్, ప్రాథమిక ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది.

భారత విమాన రంగంలోని భారీ అవకాశాలను అందిపుచ్చుకోవడం కోసం ఎంబ్రాయర్ గత అక్టోబరులో ఢిల్లీలో తన కార్యాలయాన్ని నెలకొల్పింది. ఎంబ్రాయర్‌తో ఒప్పందం ద్వారా భారత్‌లో విమానాల తయారీ రంగంలోకి అదానీ గ్రూప్ అడుగుపెట్టినట్లయింది. ఫైనల్ అసెంబ్లీ లైన్ (ఎఫ్ఏఎల్) ఏర్పాటు నిమిత్తం ఎంబ్రాయర్‌తో ఇటీవలే అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అదానీ, ఎంబ్రాయర్‌ల నుంచి ఈ విషయంపై అధికారిక స్పందన రాలేదు.

'విమానయాన రంగంలో అతితక్కువ ప్రతిఫలం లభించే మార్కెట్లలో భారత్ ఒకటి. ఇక్కడ నిర్వహణ ఖర్చులు ఎంత తక్కువగా ఉండి, అంత ఎక్కువమందిని చేరవేయగలిగితేనే మనుగడ ఉంటుంది. 146 మంది ప్రయాణించేందుకు అనువైన తమ ఈ195-ఈ2 విమానం ఈ విపణికి ఎంతో అనువైనద'ని ఎంబ్రాయర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాల్ విలరాన్ తెలిపారు.

# భారత్ నిర్మాణంలో పదేండ్ల ప్రస్థానం!

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ఓ మైలురాయిగా నిలిచిన ఫోన్‌పే ఆవిష్కరణకు దశాబ్దం పూర్తయింది,ఫిన్‌టెక్ ఎకోసిస్టమ్‌లో అడుగుపెట్టిపదేళ్లు పూర్తయిన సందర్భంగా ఫోన్‌పే ఇటీవల దశాబ్ది వేడుకలను నిర్వహించింది. దశాబ్దం పాటు పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి, లక్షలాది మందికి ఆర్థిక సేవలను చేరువ చేయడానికి, భారతదేశంలో డబ్బుతో లావాదేవీలు చేసే, డబ్బును నిర్వహించే విధానంలో మార్పును తీసుకురావడానికి సూచికగా ఈ మైలురాయి నిలుస్తుంది.2025లో, ఫోన్‌పేలో రిజిస్టర్ అయిన యూజర్ల సంఖ్య 60 కోట్లు దాటడంతో ఫోన్‌పే ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది, ఇది భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా నిలవడంలో ఫోన్‌పే పాత్రను మరింత పటిష్టం చేసింది. ఈ సంవత్సరం, విశ్వసనీయమైన కాంటాక్ట్‌ల కు డెలిగేటెడ్ పేమెంట్లు (పేమెంట్ చేసే అనుమతిని సెకండరీ యూజ ర్‌కు ప్రైమరీ యూజర్ ఇవ్వడం) చేసే అవకాశాన్ని కల్పించే జఖఎ సర్కిల్‌తో పాటు, మోసపూరిత లావాదేవీల నుండి లక్షలాది మందికి భద్రత కల్పించడానికి రూపొందించిన సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్ అయిన ఫోన్‌పేప్రొటెక్ట్ వంటి ఫీచర్లను తీసుకురావడం ద్వారా యూజర్ నమ్మకా న్ని పెంచడం, యాక్సెస్ చేయగలిగే సర్వీస్‌లను విస్తరించడంపై దృష్టి సారించింది.మర్చంట్ ఎకోసిస్టమ్‌ను మరింత శక్తిమంతం చేయడం కోసం, మేడ్-ఇన్-ఇండియాస్మార్ట్‌స్పీకర్, స్మార్ట్‌పాడ్‌లను ఫోన్‌పే ప్రవేశపెట్టింది, ఇది దేశ ఆర్థిక వ్యవస్థలో దేశవ్యాప్తంగా ఉన్న బిజినెస్‌ల చేరికను ప్రోత్సహించింది. ాఎఆఃఎతో ఫోన్‌పే కుదుర్చుకున్న భాగస్వా మ్యంలో భాగంగా తీసుకొచ్చినఉద్యమ్ అసిస్ట్ అనే కార్యక్రమంతో, వారి అధికారిక క్రెడిట్ యాక్సెస్‌ను క్రమబద్ధీకరిస్తూ, ఓఓఇలకు డిజిటల్-ఫస్ట్ ఇంటిగ్రేషన్‌ను మొదటగా అందించిన సంస్థలలో ఒక కంపెనీగా నిలిచింది. వీటికి తోడు, భారతదేశంలో ఆర్థిక భద్రత లేని ప్రజల (మిస్సింగ్ మిడిల్) కోసం హోమ్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి అందరికీ కావాల్సిన సంరక్షణను, సరసమైన ధరకే అందుబాటులోకి తీసుకొచ్చి, వినియోగదారులకు అందించే ప్రోడక్ట్‌లను ఫోన్‌పే విస్తరించింది,

అదే సమయంలో మ్యూచువల్ ఫండ్‌లపై లోన్ వంటి వినూత్న లెండింగ్ సొల్యూషన్ల ద్వారా లిక్విడిటీని అన్‌లాక్ చేసింది, కీలకమైన ఆర్థిక సర్వీస్‌లు కోట్లాది మందికి అందుబాటులో ఉండేలా చూసుకుంటోంది.ఫోన్‌పే వ్యవస్థాపకుడు, సీఈఓ సమీర్ నిగమ్ ఈ ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ, "మా పదేళ్ల ప్రయాణంలో అత్యంత ఉత్తేజకరమైన విషయం ఏమిటంటే, మేము ఇంత దూరం వచ్చినా కూడా, శిఖరాగ్రం ఇంకా మాకు కనిపించడం లేదు. అది ఎంత ఎత్తులో ఉందో, ఎంత విస్తరించి ఉందో కూడా మాకు తెలియదు,

కాకపోతే అలా తెలియకపోవడం వల్లనే ఈ ప్రయాణం ఉత్సాహభరితంగా మారుతోంది. తమ రంగంలో అత్యుత్తమంగా రాణించడానికి ప్రతిరోజూ కృషి చేస్తున్న వేలాది మంది ఉత్సాహవంతులైన, పట్టుదల కలిగిన వ్యక్తులతో సాగిస్తున్న ఈ ప్రయాణం ఎప్పటిలాగే అర్థవంతంగా, ఉత్తేజకరంగా కొనసాగుతుంది" అని అన్నారు. ఫోన్‌పే వ్యవస్థాపకుడు, ఊ రాహుల్ చారి మాట్లాడుతూ, "ఫోన్‌పేలో మేము సాగించిన నిర్మాణం గురించి చాలా గర్వంగా ఉంది. పరిశ్రమతో పాటు, విస్తారమైన ఎకోసిస్టమ్ నుండి లభించిన ఆదరవు, మద్దతు మాలో అణకువను నింపాయి. ఈ ప్రయాణం నుండి నేర్చుకోవాల్సిన శాశ్వతమైన పాఠం ఏదైనా ఉందంటే, అది ప్రజలు వాస్తవంగా నమ్మే దాన్ని నిర్మించడమే, ఎందుకంటే తీవ్రమైన ఉత్సాహం మాత్రమే ఒక ఆలోచనను ప్రభావం చూపే శక్తిగా మలచగలదు" అని అన్నారు.


# ఈ వాటర్ ఆరోగ్యానికి అమృతం!



భారతీయ వంటగదిలో మెంతులకు ప్రత్యేక స్థానం ఉంది. అయితే వీటిని ఒక పద్ధతి ప్రకారం తీసుకుంటే అది ఖరీదైన మందుల కంటే బాగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారిలో రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఇది అద్భుతంగా పనిచేస్తుందని అంటున్నారు. మన వంటింట్లో సులభంగా దొరికే మెంతులలో అద్భుతమైన ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి.

మెంతులు కేవలం పోపు దినుసులే కాకుండా, ఆయుర్వేదంలో గొప్ప ఔషధంగా పరిగణించబడతాయి. మెంతులను నేరుగా తీసుకోవడం కంటే, నానబెట్టి తీసుకోవడం వల్ల వాటిలోని పోషకాలు శరీరానికి మరింత సమర్థవంతంగా అందుతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మెంతులలో ఉండే గెలాక్టోమన్నన్ అనే మూలకం రక్తంలో చక్కెర శోషణను తగ్గిస్తుంది. ఇది ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచి మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తుంది. మెంతులలో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. నానబెట్టిన మెంతులు తీసుకోవడం వల్ల మలబద్ధకం, ఎసిడిటీ వంటి సమస్యలు తగ్గి జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. ఉదయాన్నే మెంతులు తీసుకోవడం వల్ల కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దీనివల్ల అతిగా తినడం తగ్గి, బరువు తగ్గడానికి దోహదపడుతుంది. మెంతులలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ముఖంపై ముడతలను తగ్గిస్తాయి. జుట్టు రాలడం తగ్గి, కుదుళ్లు బలంగా మారడానికి ఇవి సహాయపడతాయి. శరీరంలోని ఎల్‌డీఎల్ లేదా చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో మెంతులు కీలక పాత్ర పోషిస్తాయి, తద్వారా గుండె జబ్బుల ముప్పు తగ్గుతుంది. ఎలా తీసుకోవాలి?: ఒక స్పూన్ మెంతులను రాత్రిపూట ఒక గ్లాసు నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపున ఆ నీటిని తాగి, నానబెట్టిన మెంతులను నమిలి తినాలి. మెంతులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినప్పటికీ, గర్భిణీ స్త్రీలు లేదా ఏదైనా దీర్ఘకాలిక వ్యాధుల కోసం మందులు వాడుతున్న వారు వైద్యుని సలహా మేరకు మాత్రమే వీటిని తీసుకోవడం మంచిది. సహజమైన పద్ధతిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మెంతులు ఒక చౌకైన, శక్తివంతమైన మార్గం.

## అరటిపండు, నారింజ: ఏది తింటే ఆరోగ్యానికి మంచిది..?



చాలామంది ఉదయం నిద్రలేవగానే తక్షణ శక్తి కోసం ఏదో ఒక పండు తింటుంటారు. అయితే అల్పాహారంలో అరటిపండు తీసుకోవాలా లేక నారింజ పండు తీసుకోవాలా అనే సందేహం చాలామందిలో ఉంటుంది. ఈ రెండు పండ్లు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, వీటిని ఎప్పుడు, ఎలా తినాలో తెలిస్తేనే పూర్తి ప్రయోజనాలు అందుతాయి. తక్షణ శక్తికి అరటిపండు: అరటిపండులో కార్బోహైడ్రేట్లు, సహజ చక్కెరలు పుష్కలంగా ఉంటాయి.

ఇవి శరీరానికి తక్షణమే గ్లూకోజ్‌ను అందించి, రోజంతా ఉత్సాహంగా ఉండటానికి సహాయపడతాయి. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. జీర్ణక్రియ: అరటిపండులోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఖాళీ కడుపుతో కేవలం అరటిపండును మాత్రమే తింటే కొంతమందిలో కడుపు ఉబ్బరం రావచ్చు. అందుకే వీటిని నట్స్ లేదా ఇతర ఆహారాలతో కలిపి తీసుకోవడం ఉత్తమం.

## బ్లాక్ కాఫీతో కేలరీలు మంచులా కరిగిపోవాలా?





నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత పెరిగింది. బరువు తగ్గడం కోసం డైట్ చేసేవారు, జిమ్‌కు వెళ్లేవారు ఎక్కువగా 'గ్రీన్ టీ' లేదా 'బ్లాక్ కాఫీ'ని ఆశ్రయిస్తుంటారు.

ఈ రెండూ కూడా తక్కువ కేలరీలు కలిగి ఉండి, శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తాయి. గ్రీన్ టీలోని యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యానికి రక్షణగా నిలిస్తే, బ్లాక్ కాఫీలోని కెఫీన్ తక్షణ శక్తిని అందిస్తుంది. ఒకటి పొట్ట చుట్టూ ఉన్న కొవ్వును నిదానంగా కరిగిస్తే, మరొకటి వ్యాయామం చేసే సమయంలో మీ శారీరక సామర్థ్యాన్ని పెంచుతుంది. ముఖ్య పదార్థం: ఇందులో ఇఉఅఉ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది వ్యాయామం చేసేటప్పుడు కొవ్వు కణాలను విచ్ఛిన్నం చేయడానికి సహాయపడుతుంది. కెఫీన్: ఇందులో కెఫీన్ తక్కువగా ఉండటం వల్ల గుండెపై ఒత్తిడి పడదు. ఎసిడిటీ సమస్య ఉన్నవారికి ఇది ఉత్తమ ఎంపిక. ప్రయోజనం: ఇది నిదానంగా కానీ, దీర్ఘకాలికంగా బరువు తగ్గడానికి మరియు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి తోడ్పడుతుంది.

2. బ్లాక్ కాఫీ: ముఖ్య పదార్థం: ఇందులో కెఫీన్ అధికంగా ఉంటుంది. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రేరేపించి, మెటబాలిజంను 3-11% వరకు వేగవంతం చేస్తుంది. శక్తి ప్రదాత:

వ్యాయామానికి ముందు బ్లాక్ కాఫీ తాగడం వల్ల శక్తి స్థాయిలు పెరిగి, ఎక్కువ సేపు వర్కౌట్ చేసే సామర్థ్యం వస్తుంది.

## జామ ఆకులతో డయాబెటీస్‌కు చెక్!



పంటి నొప్పి, చిగుళ్ల వాపు, నోటి దుర్వాసన.. ఈ సమస్యలకు ఖరీదైన మౌత్ వాష్‌లే పరిష్కారం అనుకుంటున్నారా..? అయితే మీరు పొరబడినట్లే.. మన పెరట్లోనే దొరికే జామ ఆకులతో వీటన్నింటికీ చెక్ పెట్టవచ్చు. కేవలం నోటి ఆరోగ్యమే కాదు, డయాబెటిస్ నుంచి చర్మ సౌందర్యం వరకు జామ ఆకులు చేసే మేలు అంతా ఇంతా కాదు. మన పెరట్లో కనిపించే జామ చెట్టు కేవలం రుచికరమైన పండ్లనే కాదు, అమూల్యమైన ఔషధ గుణాలున్న ఆకులను కూడా అందిస్తుంది. ఖరీదైన మందులు, మౌత్ వాష్‌లకు బదులుగా రోజుకు రెండు జామ ఆకులను నమలడం వల్ల నోటి ఆరోగ్యం నుండి డయాబెటిస్ నియంత్రణ వరకు ఎన్నో లాభాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నోటి దుర్వాసన, చిగుళ్ల వాపు, పంటి నొప్పితో బాధపడేవారికి జామ ఆకులు ఒక వరం. వీటిలోని యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలోని బ్యాక్టీరియాను చంపేస్తాయి. చిగుళ్ల నుండి రక్తం కారడం, వాపు ఉన్నప్పుడు లేత జామ ఆకులను నమలడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది. జామ ఆకులను నమలడం వల్ల వచ్చే రసం మీ జీర్ణవ్యవస్థను శుద్ధి చేస్తుంది. ఇది గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడమే కాకుండా, శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపుతుంది. శాస్త్రీయ పరిశోధనల ప్రకారం.. జామ ఆకుల సారం రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధిస్తుంది. ముఖ్యంగా భోజనం తర్వాత గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి ఇది సహాయపడుతుంది. కొవ్వు నిరోధకం: కార్బోహైడ్రేట్లు చక్కెరగా మారి శరీరంలో కొవ్వుగా పేరుకుపోకుండా జామ ఆకులు అడ్డుకుంటాయి. ఇది బరువు తగ్గాలనుకునే వారికి గొప్ప చిట్కా. వీటిలోని విటమిన్-సి, యాంటీఆక్సిడెంట్లు చర్మంపై ముడతలను తగ్గించి, సహజమైన మెరుపును అందిస్తాయి. రోజుకు 2 నుండి 3 లేత జామ ఆకులను శుభ్రంగా కడిగి నమలడం సరిపోతుంది. అయితే గర్భిణీ స్త్రీలు లేదా ఇతర తీవ్రమైన అనారోగ్య సమస్యలకు మందులు వాడుతున్న వారు, వీటిని వాడే ముందు ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలి. అతి తక్కువ ఖర్చుతో, సహజసిద్ధంగా మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజువారీ అలవాట్లలో జామ ఆకులను చేర్చుకోవడం ఒక ఉత్తమ మార్గం.

# బాలీవుడ్‌కి ఎంట్రీ ఇస్తున్న అడివి శేష్!

కంటెంట్‌కు ప్రాధాన్యం ఉన్న కథలను ఎంచుకుంటూ టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకున్న హీరో అడివి శేష్. ఇటీవల 'డెకాయిట్' చిత్రంలో ప్రేక్షకులను అలరించారు. ప్రస్తుతం 'గూఢచారి-2' మూవీ పనుల్లో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. ఈ చిత్రం ఘన విజయం సాధించిన 'గూఢచారి'కి సీక్వెల్‌గా రాబోతుండటం విశేషం. వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకత్వంలో రాబోతున్న ఈ పాన్ ఇండియా చిత్రంలో అడివి శేష్ సరసన వామికా గబ్బి హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఇమ్రాన్ హష్మీ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా, అడివి శేష్‌కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అందుతున్న సమాచారం ప్రకారం.. అడివి శేష్ తెలుగులోనే కాకుండా హిందీ సినిమా ఇండస్ట్రీలో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుబోతున్నారట. ఇందులో భాగంగానే ఆయన ఒక భారీ యాక్షన్ డ్రామా సినిమా చేయడానికి ఒప్పుకున్నట్లు టాక్.

ప్రస్తుతం ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు అత్యంత వేగంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ యాక్షన్ డ్రామా అక్టోబర్ నెలలోనే సెట్స్‌పైకి వెళ్లనుందని టాక్. దీనిపై ఇంకా అధికారికంగా ప్రకటన రానప్పటికీ, సినిమాకు సంబంధించిన



చర్చలు గట్టిగా జరుగుతున్నాయని సమాచారం. అయితే ఈ సినిమా టైటిల్, దీనిని తెరకెక్కించబోయే దర్శకుడి పేరు, అలాగే నిర్మాణ సంస్థ వంటి విషయాలను చిత్ర యూనిట్ చాలా సీక్రెట్‌గా ఉంచింది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనను భారీ ఎత్తున విడుదల చేసేందుకు మూవీ మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## థ్రిల్ చేసే 'మిస్సింగ్ మేఘన'



ఫస్ట్ కాపి మూవీస్, కేడిడకో బ్యానర్ పై నిర్మాత పంచుమర్తి నరేష్ బాబు నిర్మిస్తున్న సినిమా 'మిస్సింగ్ మేఘన'. వాచస్పతి దర్శకుడు. రామ్ కార్తీక్, అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకి సంబంధించిన ఫస్ట్ లుక్, టైటిల్ రివీలింగ్ పోస్టర్ లాంచ్ డైరెక్టర్ వి.వి.వినాయక్ చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో మూవీ టీం తో పాటు నిర్మాత బెక్కం వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వి.వి.వినాయక్ మాట్లాడుతూ, 'ఈ సినిమాతో హీరో రామ్ కార్తీక్, దర్శకుడు వాచస్పతికి మంచి పేరు రావాలి. అలాగే ధృవన్ మ్యూజికల్ ఆల్ రౌండర్. పాటలు రాస్తాడు, మ్యూజిక్ చేస్తాడు. అతడికి ఈ సినిమాతో మంచి పేరు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని అన్నారు. 'వి.వి.వినాయక్ ది గోల్డెన్ హ్యాండ్. ఆయన మా సినిమా టైటిల్ రివీలింగ్ పోస్టర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా ఒక సస్పెన్స్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్. ప్రేక్షకులు నచ్చే అన్ని అంశాలు ఈ సినిమాలో ఉంటాయి. అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు ఈ సినిమాని తీసుకొస్తున్నాం. ప్రేక్షకులు ఈ సినిమాని ఆదరించి. సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను' అని దర్శకుడు వాచస్పతి చెప్పారు. హీరో రామ్ కార్తీక్ మాట్లాడుతూ,'ఈ సినిమాలో అవకాశం ఇచ్చినందుకు వాచస్పతి, ప్రొడ్యూసర్ నరేష్కి ధన్యవాదాలు.




## అలా చేయడం వల్ల బతికిపోయాం



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం 'వారణాసి' షూటింగ్‌లో ఫుల్ బిజీ అయిపోయారు. ఇందులో మహేష్ సరసన ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. రాజమౌళి దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ వచ్చే ఏడాది థియేటర్స్‌లోకి రాబోతోంది. మహేష్ బాబు షూటింగ్స్ నుంచి కొంచెం ఖాళీ సమయం దొరికినా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటంతో పాటు, కుటుంబంతో కలిసి సరదాగా గడపడానికి ఇష్టపడతారు. ఇదిలా ఉంటే, తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మహేష్ బాబు మరదలు, మాజీ నటి శిల్పా శిరోద్కర్ తన బావ గురించి ఒక భలే ఆసక్తికరమైన, సరదా విషయాన్ని పంచుకున్నారు. మహేష్ బాబు, నమ్రతలకు పెళ్లయిన కొత్తలో జరిగిన ఒక సంఘటనను శిల్పా గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో మహేష్ బాబుకు మరాఠీ భాష అస్సలు రాదని తామంతా గట్టిగా నమ్మామన్నారు. దీంతో ఇంట్లో కుటుంబానికి సంబంధించిన ఏవైనా వ్యక్తిగత విషయాలు, సీక్రెట్స్ మాట్లాడుకోవాల్సి వచ్చినప్పుడు.. మహేష్ ముందే తామంతా మరాఠీ భాషలో మాట్లాడుకునేవాళ్లమని చెప్పారు. శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ.. "ఆయనకు ఎలాగూ అర్థం కాదు కదా అనే ధీమాతో నేను, నమ్రత ఎన్నో వ్యక్తిగత విషయాలను ఆయన ముందే మరాఠీలో చర్చించుకునేవాళ్లం. మేము మాట్లాడుకుంటున్నంత సేపు మహేష్ ఏమీ తెలియనట్లు ఎంతో ప్రశాంతంగా, అమాయకంగా వింటూ కూర్చునేవారు. కానీ, కొన్ని సంవత్సరాల తర్వాత ఒకరోజు ఎప్పటిలాగే మేమిద్దరం మరాఠీలో మాట్లాడుకుంటుండగా.. మహేష్ బాబు ఒక్కసారిగా మమ్మల్ని ఆశ్చర్యపరుస్తూ అదే భాషలో స్పందించారు. దాంతో మేము ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాం. అంతవరకు తనకు మరాఠీ వచ్చునే విషయాన్ని దాచిపెట్టి, మా సీక్రెట్స్ అన్నీ వింటూ మహేష్ మమ్మల్ని నమ్మించి మోసం చేశారు. అయితే అదృష్టవశాత్తూ మహేష్ బాబు గురించి ఎలాంటి నెగెటివ్ విషయాలు మేము మాట్లాడుకోలేదు. లేదంటే ఆ తర్వాత ఆయన మమ్మల్ని దారుణంగా ఆటపట్టించేవారు.. అలా చేయకుండా బతికిపోయాం" అని చెప్పుకొచ్చారు.



## ధనుష్ చిత్రంలో బాలీవుడ్ స్టార్ బ్యూటీ..?

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, దర్శకుడు పీ.ఎస్. మిత్రన్ కాంబినేషన్‌లో ఓ భారీ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ప్రముఖ దర్శకుడు, నిర్మాత సంజయ్ లీలా భన్సాలీ ఈ చిత్రాన్ని నిర్మించనుండటంతో సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఇక తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ క్రేజీ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో ధనుష్‌కు జోడీగా నటించేందుకు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్‌తో చిత్ర బృందం చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

భారీ బడ్జెట్‌తో మైథాలజికల్ జంగిల్ అడ్వెంచర్ ఎపిక్‌గా రూపొందనున్న ఈ చిత్రంలో కరీనా కీలక పాత్రలో కనిపించే అవకాశముందని నివేదికలు చెబుతున్నాయి. అయితే ఇప్పటివరకు ఆమె అధికారికంగా ఒప్పందంపై సంతకం చేయలేదని, ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే తొలిసారిగా ధనుష్-కరీనా కపూర్ జంట వెండితెరపై సందడి చేయనుంది.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com